TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్ర... / తెలంగాణ

సంపుట... | సంచిక : 138 | ఎడిటర్ : ఎం. రమేష్ | గురువారం, ఏప్రిల్ 18, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-

# ఈశాన్య రాష్ట్రాలను నిర్లక్ష్యం చేసిన కాంగ్రెస్

### వారు అధికారంలో ఉంటే ఫోన్ బిల్లుల 5వేలు ఉండేది అగర్తల ప్రచారంలో ప్రధాని మోడీ

**అగర్తల, ఏప్రిల్17(పీపుల్స్ మోటివేషన్):**

లోక్‌సభ తొలి దశ ఎన్నికల ప్రచార గడువు ముగుస్తున్న వేళ కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ ఫైర్ అయ్యారు. త్రిపురలో బుధవారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మాట్లాడారు'ఈశాన్య రాష్ట్రాల్లో కాంగ్రెస్ లూట్ ఈస్ట్ పాలసీ అమలు చేసింది. మేం వచ్చి దానిని యాక్ట్ ఈస్ట్ పాలసీగా మార్చాం. కాంగ్రెస్ అధికారంలో ఉంటే త్రిపురలో సెల్‌ఫోన్ బిల్లు నెలకు ఒక్కొక్కరికి రూ.5వేల దాకా వచ్చేది. గతంలో ఇక్కడ మొబైల్ టవర్లు పనిచేసేవి కావు. ప్రస్తుతం మేమిక్కడ 5జీ కనెక్టివిటీ కోసం పనులు చేపట్టాం అని వివరించారు. మా ప్రభుత్వ చర్యల వల్ల ఇక్కడ మొబైల్ బిల్లు నెలకు రూ.500కు తగ్గింది. ఇదే కాంగ్రెస్ ఉంటే నెలకు రూ.5వేల రూపాయల బిల్లు వచ్చేది. ఈశాన్య రాష్ట్రాలను అవినీతికి హబ్‌గా కాంగ్రెస్ మార్చింది. త్రిపుర భవిష్యత్తును కమ్యూనిస్టులు పూర్తిగా పాడు చేశారు'అని మోదీ మండిపడ్డారు. కాంగ్రెస్ అనుసరించే 'లూట్ ఈస్ట్ పాలసీ'లో లూట్.. దోపిడీ ఉందని సెటైర్లు వేశారు. తమది యాక్ట్ ఈస్ట్ పాలసీ అని, చెప్పింది చేస్తాం అని ప్రధాని మోదీ వివరించారు. గతంలో త్రిపురలో మొబైల్ టవర్స్ సరిగా పనిచేసేవి కాదని ప్రధాని మోదీ గుర్తుచేశారు. ఇప్పుడు రాష్ట్రంలో 5జీ నెట్ వర్క్ చక్కగా వస్తుందని వివరించారు. నాణ్యమైన నెట్ వర్క్ అందిస్తూ.. నెలకు మొబైల్ బిల్ అందుబాటులో అందజేస్తున్నామని తెలిపారు. ఎంత నెట్ వాడినప్పటికీ నెలకు రూ.400 నుంచి రూ.500 వరకు బిల్ వస్తుందని వివరించారు.



ఇలాంటి ఉత్తమ నెట్ మీకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.4 వేల నుంచి రూ.5 వేల వరకు ఛార్జీ చేసేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఈశాన్య రాష్ట్రాలను అవినీతి మయం చేసిందని ప్రధాని మోదీ విరుచుకుపడ్డారు. ఈశాన్య రాష్ట్రాల ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీ పాటు పడలేదని విమర్శించారు. తర్వాత కమ్యూనిస్టులు మరింత నాశనం చేశారని మండిపడ్డారు. దేశంలో 3 కోట్ల నూతన గృహాలు నిర్మించబోతున్నామని పేర్కొన్నారు. త్రిపురలో పేద ప్రజలకు అందులో భాగస్వామ్యం ఉంటుందని హామీ ఇచ్చారు.



## కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్‌గా రేవంత్

### కేరళలో రెండ్రోజుల పాటు ప్రచారం

**హైదరాబాద్,ఏప్రిల్17(పీపుల్స్ మోటివేషన్):** కాంగ్రెస్ పార్టీ నేషనల్ స్టార్ క్యాంపెయినర్‌గా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యవహరించనున్నారు. ఎన్నికల ప్రచారానికి రావాలని 7 రాష్ట్రాల పీసీసీల నుంచి రేవంత్ కు ఆహ్వానం వచ్చింది. ఇందులో ఏపీ, కర్ణాటక,మహారాష్ట్ర,కేరళతో పాటు తమిళనాడు,బీహార్ ,గుజరాత్ రాష్ట్రాలు ఉన్నాయి. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి ప్రచార షెడ్యూల్ ఖరారైంది. కేరళలో రెండు రోజులు రేవంత్ ప్రచారం చేయనున్నారు. రాహుల్ గాంధీ పోటీ చేస్తున్న వయనాడ్ తో పాటు కేసీ వేణుగోపాల్ పోటీ చేస్తున్న అలప్పుజ సెగ్మెంట్లలో క్యాంపెయిన్ చేయనున్నారు. మరో వైపు ఏప్రిల్ 19 నుంచి వచ్చేనెల 11 వరకు రాష్ట్రంలో సీఎం రేవంత్ సుడిగాలి పర్యటన చేయనున్నారు రేవంత్. 50 సభలు, 15 రోడ్ షోలలో పాల్గొనున్నారు.

## ఎన్నికలు స్వేచ్ఛగా జరిగితే బిజెపి ఔట్ 6

## ఎమ్మెల్యేగా.. ఒక్క అవకాశం ఇవ్వండి

### కర్నూలు టీడీపీ అభ్యర్థి టీజీ భరత్

4

- లక్ష్మీ నగర్‌లో టీజీ భరత్ భరోసా యాత్ర
- అభివృద్ధి చేసి చూపిస్తాం..
- టీజీ భరత్‌కు ఘన స్వాగతం
- భారీగా పాల్గొన్న మహిళలు



## దూకుడు పెంచిన జనసేనాని

- పార్టీ అభ్యర్థులకు బి ఫారాలు అందచేత
- అవినీతి సర్కార్‌ను కూలదోసేందుకు కష్టపడదాం
- అభ్యర్థుల గెలుపు లక్ష్యంగా పనిచేయాలి
- పవన్ కళ్యాణ్ పిలుపు

7



## కడియం లక్ష్యంగా బిఆర్ఎస్ నేతల విమర్శలు

- కాంగ్రెస్‌లో చేరడాన్ని తట్టుకోలేక పోతున్న నేతలు

2



## రాష్ట్రమంతటా.. సాధారణ వర్షపాతం





## ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ

10th/ INTER-ALL GROUPS (EM/TM)

అర్హులు :
గ్రామ వాలంటీర్లు / ఆశా వర్కర్లు
డ్రైవింగ్ లైసెన్స్ / అంగన్‌వాడి జాబ్స్

అన్ని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించుటకు అర్హత కలదు.

- రెగ్యులర్ 10వ తరగతిలో 11 పేపర్లు పరీక్ష రాయాలి.
- కానీ ఓపెన్‌లో 5 పేపర్లు మాత్రమే పరీక్ష రాయాలి.
- రెగ్యులర్ 10వ తరగతిలో సమానమైన మరియు ఆంధ్రప్రదేశ్ ఓపెన్ సొసైటీ (గవర్నమెంట్) వారు అందిస్తున్న ఈ సర్టిఫికేట్ అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హులు.
- ఈ సర్టిఫికేట్ అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు, ప్రమోషన్‌లకు మరియు ఇంటర్‌మీడియట్ చేరుటకు ఉపయోగపడును.
- సిలబస్ తక్కువ మరియు పాస్ కావడం సులభం.
- ఇంటర్ రెండు సంవత్సరాలు ఒకే సంవత్సరంలో ఖచ్చితంగా పాస్ అయ్యే అద్భుత అవకాశం.

DEGREE & P.G. DISTANCE EDUCATION

విద్యార్థులకు డైరెక్టుగా డిగ్రీ చదివే అవకాశం మరియు డిగ్రీ అయిన విద్యార్థులకు పి.జి. చేసుకొనుటకు అవకాశం.
ఈ సదవకాశాన్ని విద్యార్థులు / గవర్నమెంటు మరియు ప్రైవేటు ఉద్యోగస్తులు సద్వినియోగం చేసుకోవచ్చు.

| GROUP | COURSE | MEDIUM |
|---|---|---|
| BA | ALL GROUP | T/M |
| B.COM | GENERAL COMUTER | TM/EM |
| BBA | Bacherlor of Business Administration | |

| COURSE | MIDIUM |
|---|---|
| B.LISC | E/M |
| M.LISC | E/M |

| COURSE | MIDIUM |
|---|---|
| MBA | E/M |
| MCA | E/M |

| GROUP | COURSE | MEDIUM |
|---|---|---|
| MA | MHRM | E/M |
| | ENGLISH | E/M |
| | TELUGU | - |
| | HINDI | - |
| | HISTORY | T/M |
| | ECONOMICS | T/M |
| | POLITICAL SCIENCE | T/M |
| | SOCIOLOGY | T/M |
| | SANKRIT | - |
| M.Com | Banking Accountancy | E/M |
| MSW | Master of Social Work | E/M |

- MA : JOURNALISM AND MASS COMMUNICATION
- DIPLOMA IN FOOD PRODUCTION (EM)
- CERTIFICATE COURSE IN HIV COUNSELLING
- CERTIFICATE COURSE IN HOTEL & HOSPITAL HOUSE KEEPING

FOR DETAILS : 77991 46971

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

## మతి భ్రమించిన మాటలు !

కెసిఆర్‌తో పాటు ఆయన అనుయాయులు, అనుచరులు కూడా శాపనార్థాలకు అలవాటు పడ్డారు. గత పదేళ్లుగా రాజ్యం అనుభవించిన వారు ఇప్పుడు తట్టుకోలేక పోతున్నారు. అధికారం పోయిందన్న బాధలో ఏదేదో మాట్లాడుతున్నారు. అందుకే తెలంగాణ అంతా ఆగం అయిపోయిందన్న రీతిలో గగ్గోలు పెడుతు న్నారు. ఎపిలో జగన్ కూడా నేను లేకుంటే ఇక అంతే సంగతులని చెబుతున్నారు. అంటే వీరు మేము లేకుంటే రాష్ట్రాలు అతలాకుతలం అవుతాయని, అభివృద్ధి ఆగిపోతుందని భావిస్తున్నారు. తెలంగాణ లో పదేళ్లుగా సాగు,తాగునీటికి ఢోకా లేకుండా చేశామని కెసిఆర్ అంటున్నారు. మరి ఈ మూడు నెలల్లోనే ఆ నీరంతా ఎక్కడికి పోయిందో కెసిఆర్ చెప్పాలి. కాళేశ్వరం అవినీతిపైనా, అఆర్థిక దుస్థితిపైనా నోరు విప్పడం లేదు. రైతుబంధు పేరుతో జరిగిన అక్రమాలపై నోరు మెదపని కెసిఆర్ రేవంత్‌పై దుమ్మెత్తి పోస్తున్నారు. లిల్లీపుట్ ప్రభుత్వం అంటూ విమర్శలు చేస్తున్నారు. తన అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికి చేస్తున్న ఎత్తుగడలో భాగంగా విమర్శలకు పదను పెట్టారని భావించాలి. ఎందుకంటే ప్రాజెక్టులు కట్టి ఉంటే నీళ్లు ఏమయ్యాయి. మిషన్ భగీరథ సక్రమంగా ఉంటే ఎందుకు ఈ మూడు నెలల్లోనే పథకం నీరుగారి పోయింది. అంటే పథకం పేరుతో చేసిన ప్రచారం అంతా ఉత్తిదే అని అర్థం చేసుకోవాలి. ఇంతకాలం అబద్దాలు ప్రచారం చేసి ప్రజలను నమ్మించారని అనుకోవాలి. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ అంశాలపై రెండు మూడు రోజులలో టీవీలలో కూర్చుని మొత్తం చెబుతానని కెసిఆర్ మీడియాతో చెప్పారు. కానీ ప్రకటనలు చేసి..రోజులుగా గడిచిపోతున్నా..ఆయన టీవీల ముందుకు రాలేకపోయారు. లిక్కర్ కేసులో చివరికి కుమార్తె అరెస్టు గరించి కూడా ఒక్క మాట మాట్లాడటం లేదు. కవితను ఈడీ జైలుకు పంపి నెల రోజుల అయింది. ఈ లోపు సీబీఐ కూడా అరెస్టు చూపించింది. అయినా ఎన్నికల బహిరంగసభల్లో కేసీఆర్ రేవంత్ రెడ్డిని వ్యక్తిగతంగా టార్గెట్ చేసుకుంటున్నారు తప్ప నిజాలు వెల్లడించడం లేదు. రాజకీయ వ్యాఖ్యలతో ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నంలో రేవంత్ బీజేపీలో చేరబోతున్నారని ఓ రాయి విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోకి వచ్చాక అనేక విషయాలపై ఆరోపణలు వచ్చాయి. అన్నింటికి మించి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం దద్దరిల్లుతోంది. ఇలా కేసీఆర్ ఇంకా అనేక కీలక విషయాలపై స్పందించడం లేదు. కూతురు కవిత అరెస్టుపై ఇంతవరకు స్పందించలేదు. తన కూతురు అరెస్టు అక్రమమని కాని సక్రమమని కాని కేసీయార్ ఇంతవరకు మాట్లాడకపోవటమే ఆశ్చర్యానికి గురిచేస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత కూతురును ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో ఈడీ, సీబీఐలు అరెస్టులు చేసినా సైలెంట్ గా ఉన్నారు. తెలంగాణ రాజకీయాలను కుదిపేస్తున్న టెలిఫోన్ ట్యాపింగ్ అంశంపై విచారిస్తున్న స్పెషల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు ఇప్పటికే సుమారు పదిమంది పోలీసు అధికారులను అరెస్టుచేశారు. వీరంతా బీఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడు ప్రత్యర్థుల ఫోన్లను ఎలా ట్యాపింగ్ చేసింది పూసగుచ్చినట్లు చెప్పినట్లు మీడియా లో ప్రచారం జరుగుతోంది. అరెస్టయిన పోలీసు అధికారులు చెప్పిన సమాచారం ప్రకారం ప్రభుత్వంలోని పెద్దతలకాయ ఆదేశాల ప్రకారమే ట్యాపింగ్ జరిగిందని వాంగ్మూలాలు ఇచ్చారని అంటున్నారు. ఇదే విషయమై మంత్రులు, అధికార కాంగ్రెస్ నేతలు, కేంద్రమంత్రి, బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి తదితరు లంతా ట్యాపింగ్ కు బాధ్యులుగా కేసీయార్, కేటీయార్, హరీష్ రావులపైనే ఆరోపణలు చేస్తున్నారు. టెలిఫోన్ ట్యాపింగ్ కు బాధ్యత వహించాల్సింది కేసీయారే అని అందరికీ తెలుసు. పైగా తమ హయాంలో ట్యాపింగ్ జరిగిందని స్వయంగా కేటీయారే అంగీకరించారు. కొడుకు ట్యాపింగ్ జరిగిందని అంగీకరించిన తర్వాత ట్యాపింగ్ జరగలేదని కేసీయార్ అనేందుకు లేకుండా పోయింది. ట్యాపింగ్ తో తనకు సంబంధం లేదని తప్పించుకునేందుకూ లేదు. ఇవన్నీ పక్కన పెట్టి కొత్తగా పల్లవి అందుకున్నారు. ఇప్పుడు కేటీఆర్ తో పాటు కేసీఆర్ కూడా.. రేవంత్ రెడ్డి బీజేపీలోకి వెళ్తారని అంటున్నారు. ఇలాంటి వ్యాఖ్యలు చేయడం వల్ల రేవంత్ రెడ్డి మీద ప్రజల్లో అపనమ్మకం కలిగించడమా లేక తమకు ఎన్నికల్లో లబ్ది చేకూరుతుందని అనుకుంటున్నారా అన్నది అర్థం కావడం లేదు. రాష్ట్రాన్ని కుదిపివేస్తున్న కీలక అంశాలపై స్పందిం చకుండా రేవంత్ రెడ్డి బీజేపీలోకి వెళ్తారంటే.. బీఆర్ఎస్‌కు ప్రజలు ఓట్లు వేస్తారా అన్న ప్రశ్న కూడా సహజం గానే వస్తుంది. కేవలం రాజకీయ ప్రకటనలతో మభ్య పెట్టడం మానుకోవాలి. ఇప్పటికే ఎన్నికల నాటకంలో బిఆర్ఎస్ నేతలు భంగపడ్డారు. రాష్ట్ర ప్రభు త్వాన్ని ఇరకాటంలో పెట్టడంతోపాటు ప్రజల అభిమానాన్ని చూరగొన్నట్లు ప్రకటించుకుంటున్నారు. ఇక అంతా బాగు చేశానని ప్రకటించిన సింగరేణి నిధులు కరిగిపోగా.. అప్పుల కోసం వేట మొదలుపెట్టింది. అప్పుల కోసం ఆర్థిక సంస్థల చుట్టూ తిరుగు తోంది. ప్రతి ఏటా భారీ లాభాలను ఆర్జిస్తున్నట్టు ప్రకటనలు చేస్తూనే అప్పుల కోసం అన్వేషించడం మేడిపండు చందంగా కనిపిస్తోంది. ఇచ్చిన హామీలను పక్కన పెట్టడం, ప్రజలను మభ్య పెట్టడం గత పదేళ్లలో కెసిఆర్ బాగా అలవాటు చేసుకున్నారు. ఉన్నది లేనట్లుగా ప్రచారంల చేయడంలో వీరు దిట్టలని తేలిపోయింది. నిజాం షుగర్స్ 9 ఏళ్లయినా తెరుచుకోలేదు. ఆజంజాహీ ముచ్చటేలేదు. ఆసియాలోనే అతి పెద్దదిగా గుర్తింపు పొందిన నిజాం షుగర్ ఫ్యాక్టరీ మూతపడి కార్మికులు రోడ్డుపాలయ్యారు. తాము అధికారంలోకి వస్తే వంద రోజుల్లోనే మూతపడిన ఈ ఫ్యాక్టరీని తెరిపిస్తామని 2014 ఎన్నికల సందర్భంగా కేసీఆర్ ప్రకటించారు. ఉమ్మడి వరంగల్‌లోని ఏపీ రేయాన్స్ ఫ్యాక్టరీ పరిస్థితి కూడా ఇంతే. తెలంగాణలో మూతపడిన పరిశ్రమల ఊసెత్తని కేసీఆర్ పదేళ్లుగా ప్రజలను మోసం చేశారు. నిజంగానే కెసిఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే తెలంగాణలో మూతపడ్డ పరిశ్రమలను తెరిపించే వారు.ఎన్నికల ముందు చేసే ప్రయత్నాలు ఎప్పటికైనా బెడిసి కొడతాయి. రాజకీయాలు చేయడం వేరు..ప్రజలకు సేవచేయడం వేరు..ప్రజలను నమ్మించి ఓట్లు కొనుగోలు చేయడం వేరు. ఈ ప్రక్రియలో ఎవరు ఎటువైపు అన్నది ప్రజలు గమనిస్తూనే ఉంటారు. అందువల్ల చిత్తశుద్ధితో చేసే ప్రయత్నాలను మాత్రమే ప్రజలు స్వాగతిస్తారు. ఎందుకంటే ఇప్పుడు కెసిఆర్, బిఆర్ఎస్ నేతలు రేవంత్ ప్రభుత్వం విషయంలో చేస్తున్న ఆరోపణలకు మూల్యం చెల్లించుకోక తప్పదు.

## నేడు ప్రపంచ వారసత్వ దినోత్సవం

**హైదరాబాద్, ఏప్రిల్17(పీపుల్స్ మోటివేషన్):**

ఈనెల 18న ప్రపంచ వారసత్వ ఉత్సవాలు జరుగనున్నాయి. పురాతన కట్టడాల పరిరక్షణ కోసం ఏటా ఏప్రిల్ 18వ తేదీన వారసత్వ కట్టడాల పరిరక్షణ, వారసత్వ కట్టడాలను రక్షించుకోవాలని అవగాహన, ప్రచారం కోసం 1982లో మొద ట ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆన్ మాన్యుమెంట్స్ అండ్ సైట్స్ (ఐకోమస్) ప్రారంభించగా, దాన్ని యునెస్కో 1983లో గుర్తించి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కట్టడాల్లో ఉత్సవాలను నిర్వహిస్తోంది. గతంలో రామప్ప నిర్మించి 800 ఏళ్లు పూర్తి చేసుకున్న సమయంలో ఆలయంలో ఉత్సవాలు నిర్వహించగా యునెస్కో ప్రపంచ వారసత్వ కట్టడంగా ప్రకటించింది. గతేడాది తొలిసారి భారీ స్థాయిలో అత్యంత వైభవంగా నిర్వహించారు.

# ఏప్రిల్ 17న ప్రపంచ హిమోఫిలియా దినోత్సవం

- **రక్తం గడ్డకట్టక పోవడం కూడా ఓ రకం వ్యాధే**
- **దానిపై అవగాహన..చికిత్స కూడా అసవరమే**

**న్యూఢిల్లీ, ఏప్రిల్17(పీపుల్స్ మోటివేషన్):**

ఏటా ఏప్రిల్ 17న ప్రపంచ హిమోఫిలియా దినోత్సవ జరుపుకుంటారు. .హిమోఫిలియా వ్యాధి మరియు ఇతర రక్తస్రావ లోపాల గురించి ప్రజల్లో అవగాహన పెంచడం ప్రపంచ హిమోఫిలియా దినోత్సవం. ముఖ్య ఉద్దేశ్యం... ఏప్రిల్ 17 నే ఎందుకు వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ హిమోఫిలియా ను స్థాపించిన ఫ్రాంక్ ష్నాబెల్ ఏప్రిల్ 17 న జన్మించాడు.ఈయన జ్ఞాపకార్థం ఈయన పుట్టినరోజైన ఏప్రిల్ 17 ను ప్రపంచ హిమోఫిలియా దినోత్సవంగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తుంది. హిమోఫిలియా అంటే.. మనిషికి గాయం అయినప్పుడు రక్తం కారుతుంది. అయితే, కొంతసేపటి తరువాత రక్తం గడ్డకట్టుతుంది. రక్తం గడ్డకట్టకుండా, రక్తం కారడాన్ని హిమోఫిలియా అంటారు. హిమోఫిలియాను ప్రధానంగా రెండు రకాలుగా విభజించుకోవచ్చు. హిమోఫిలియా ఎ రకంలో ఫ్యాక్టర్ 8 లోపం, బి రకంలో ఫ్యాక్టర్ 9 లోపం కనబడుతుంది. దాదాపు 90శాతం మందిలో ఎ రకమే కనబడుతుంది. మరో 9 శాతం మందిలో బి రకం, మిగతా ఒక శాతం మందిలో ఫ్యాక్టర్ 11, 5 లోపం వంటి ఇతరత్రా రకాల హిమోఫిలియా కనబడుతుంది. 70 శాతం వంశపారంపర్యంగానూ, 30 శాతం ఆకస్మిక జన్యు మార్పిడి కారణంగా, పుట్టుకతో వచ్చే ఈ వ్యాధి వలన వ్యాధిగ్రస్తులు ఏటా పెరుగుతున్నారని సర్వేలు చెబుతున్నాయి.ఎక్కువ శాతం మగపిల్లలోనే ఈ వ్యాధి ఉంటుంది. ప్రతి పదివేల మందిలో ఒకరికి ఈ వ్యాధి ఉంటుంది. వ్యాధిని గుర్తించడం ఎలా.. రక్తం గడ్డకట్టకపోవడం ఈ వ్యాధి ప్రధాన లక్షణం.శరీరంలో గాయాలు అయినప్పుడు, ఏదైనా శస్త్ర చికిత్స జరిగినప్పుడు, ప్రమాదాలు జరిగినపుడు రక్తం గడ్డకట్టకుండా నిరంతరంగా రక్తం స్రవించడం, గాయాలు మానకపోవడం, ముక్కు నుండి రక్తం కారడం, చిగుళ్లు, మల, మూత్రం ద్వారా రక్తం స్రవించడం. సమస్య తీవ్రంగా ఉన్నవారిలో ఇంజెక్షన్ తీసుకున్న చోట పెద్దగా ఉబ్బటం, అక్కడక్కడా చర్మం నల్లగా కమిలినట్టు కనిపించటం వంటివీ వేధిస్తుంటాయి. కొందరికి ఎలాంటి కారణం లేకుండానే ఉన్నట్టుండి ఒంట్లోనూ రక్తస్రావం కావొచ్చు. ఇలా కండరాల్లోకి, కీళ్లలోకి రక్తస్రావం కావటం వల్ల తీవ్రమైన నొప్పి, వాపుతో పిల్లలు విలవిల్లాడిపోతారు. తరచుగా రక్తస్రావమైతే కీళ్లు పెద్దగా ఉబ్బి, ఆకారం మారిపోవచ్చు. ఈ అవకరం శాశ్వతంగానూ ఉండిపోతుంది. కాబట్టి దీనిపై అవగాహన కలిగి ఉండటం అవసరం. గాయం నుంచి స్రవిస్తున్న రక్తం ఎంతకీ గడ్డకట్టకపోతే, ఐసు గడ్డను గాయంపై పూసి, తక్షణమే వైద్యుడిని సంప్రదించాల్సి ఉంటుంది.

## కడియం లక్ష్యంగా బిఆర్ఎస్ నేతల విమర్శలు

- **కాంగ్రెస్‌లో చేరడాన్ని తట్టుకోలేక పోతున్న నేతలు**

**వరంగల్, ఏప్రిల్17(పీపుల్స్ మోటివేషన్):**

వరంగల్ జిల్లాలో రాజకీయం వేడెక్కింది. నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. కడియం కాంగ్రెస్‌లో చేరడంతో వీరంతా విమ్మలకు పదను పెడుతున్నారు. గత 15రోజుల వరకూ భాయ్ భాయ్ అంటూ తిరిగిన నేతలు.. ఒక్కసారిగా మెడలో కండువా మారడంతో బద్ధ శత్రువులైపోయారు. నిన్నటి వరకూ కలుపుగోలుగా తిరిగిన నేతలు మాటల దాడి చేసుకుంటున్నారు. వరంగల్ ఎంపీ సీటు విషయంలో పార్టీ మారిన కడియం శ్రీహరిపై బీఆర్ఎస్ నేతలు మండిపడుతున్నారు. సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ జంప్‌కి కారణం కడియం అంటూ ఆరోపించారు. వరంగల్ లోజరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల మీటింగ్ లో కడియంపై ఫైర్ అయ్యారు. కడియం శ్రీహరికి డాక్టర్ రాజయ్య సవాల్ విసిరారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అంటూ ఛాలెంజ్ చేశారు. త్వరలో కడియం విదేశీ ఆస్తుల వివరాలు బయటపెడతానన్నారు. కడియంపై మాజీ మంత్రి దయాకర్ రావు సెటైర్లు వేశారు. కడియం జీవిత చరిత్ర మొత్తం తన చేతిలో ఉందన్నారు. టైం వచ్చిన రోజు బయటపెడతాన్నారు. కడియం శ్రీహరి వల్ల కాంగ్రెస్‌కి త్వరలో పెనుప్రమాదం పొంచి ఉందంటూ పెద్ది సుదర్శన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. 2, 3 నెలల్లో స్టేషన్‌ఘన్‌పూర్‌కు ఉప ఎన్నికలు వస్తాయన్నారు. దానంకు నోటీసులు వచ్చాయి. రేపో మాపో కడియంకు కూడా నోటీసులు వస్తాయన్నారు. మరోవైపు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, రాజయ్యపై మండిపడ్డారు కడియంశ్రీహరి. లిఫ్ట్ ఇరిగేషన్‌లో పల్లా లంచాలు తీసుకుంటే.. దళితబంధులో రాజయ్య లంచాలు తీసుకున్నారని ఆరోపించారు కడియం. వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ వర్సెస్ కడియం అన్నట్లుగా మారింది రాజీయం. కడియం టార్గెట్‌గా బీఆర్ఎస్ నేతలు ప్రచారం మొదలెట్టారు. ఈవిమర్శల దాడి ముందుముందు ఇంకెత వరకూ వెళ్తోందో చూడాలి.

## వేములవాడలో వైభవంగా కళ్యాణోత్సవం

**వేములవాడ, ఏప్రిల్17(పీపుల్స్ మోటివేషన్):**

వేములవాడ రాజన్న సన్నిధిలోశ్రీ సీతా రాముల కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం 11:59 ని అభిజిత్ సుముహూర్తమున స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. ఇందుకోసం భారీగా ఏర్పాట్లు చేశారు. ఆలయ చైర్మన్ గెస్ట్ హౌస్ ఎదురుగా కల్యాణ వేదికను అధికారులు సిద్ధం చేశారు. ఉదయం 9 గంటలకు స్వామివారి ఎదుర్కోలు ఉత్సవం నిర్వహించారు. సాయంత్రం స్వామివారి రథోత్సవ కార్యక్రమం జరుగనుంది. కల్యాణంలో హిజ్రాలు, జోగినిలు, శివపార్వతులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. నేడు ఆలయంలో కోడె మొక్కు మినహా అన్ని పూజలను రద్దు చేసినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు.

## దుబాయ్‌ను కుదిపిన భారీ వర్షం

**దుబాయ్, ఏప్రిల్17(పీపుల్స్ మోటివేషన్):**

75 ఏళ్ల చరిత్రలో కనీవిని ఎరుగని విధంగా కురిసిన అకాల వర్షాలు.. దుబాయ్‌ను అతలాకుతలం చేశాయి. ఈ వరద బీభత్సానికి ఓ ప్రవాస భారతీయుడు మృతి చెందాడు. రాజన్నసిరిసిల్లా ఇల్లంతకుంట మండలానికి చెందిన భాస్కర్ అనే ఓ ప్రవాసీయుడు.. జలప్రళయానికి భయపడి కారులోనే గుండె ఆగి చనిపోయాడు. నీటి ప్రవాహంలో కారు కొట్టుకోపోవడం వల్ల మరణించాడా లేక.. నీళ్లను చూసి గుండేపోటుతో మరణించాడా అనేది ఇంకా తెలియాల్సి ఉందని దుబాయిలోని తెలంగాణ కాంగ్రెస్ ఎన్నారై విభాగం అధ్యక్షుడు యస్వీరెడ్డి తెలిపారు. మరోవైపు వరదల కారణంగా జలప్రళయానికి అతలాకుతలమైన దుబాయ్ నగర పౌర జీవనం ఇప్పుడిప్పుడే కోలుకొంటోంది. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు బుధవారం కూడా మూసి ఉన్నాయి. అలాగే పాఠశాలలన్నీ శుక్రవారం వరకు ఆన్‌లైన్ విధానంలో పని చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. శేఖ్ జాయద్ రోడ్డుతో సహా అనేక ట్యూనళ్ళ నుంచి నీళ్ళను యుద్ధ ప్రతిపాదికన తొలగించడంతో స్తంభించిన రోడ్డు రవాణా వ్యవస్థను తిరిగి పునరుద్ధరించారు. అనేక భవవనాల్లోని సెల్లార్లు నీటితో నిండిపోవడంతో కార్లను బయటకు తీయలేని పరిస్థితి ఉందని కర్నూలు నగరానికి చెందిన సామాజిక కార్యకర్త శేఖ్ అబ్దుల్లా తెలిపారు. సోనాపూర్, జబల్ అలీ, అల్ ఖోజ్ ప్రాంతాలోని లేబర్ క్యాంపుల్లోకి వచ్చిన వరద నీటిను తోడేసినా దుర్గంధం పోవడానికి మరికొన్ని రోజులు పడుతుందని, అప్పటి వరకు ఇబ్బందులు తప్పవని ఆబ్దుల్లా చెప్పారు. కార్లు చెడిపోవడంతో తెలుగు ప్రవాసీయులకు పెద్ద నష్టం జరిగిందని మరో సామాజిక కార్యకర్త ప్రసన్న సోమిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

## దళితబంధు..అంబేడ్కర్ విగ్రహం

- **మరోమారు కన్నీరు కారుస్తున్న కెసిఆర్**
- **ఎన్నికల వేళ కెసిఆర్ కొత్త డ్రామాలు**



**హైదరాబాద్, ఏప్రిల్17(పీపుల్స్ మోటివేషన్):**

గతేడాది అంబేడ్కర్ జయంతి సందర్భంగా 125 అడుగుల విగ్రహాన్ని కెసిఆర్ అట్టహాసంగా ఆవిష్కరించారు. ఇప్పుడా విగ్రహం వద్దకు ఎవరూ వెళ్లి నివాళి అర్పించలేదని కెసిఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మొన్నీమధ్య అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎవరు కూడా ముఖ్యంగా సిఎం రేవంత్ రెడ్డి వెళ్లి నివాళి అర్పించలేదన్న ఆక్రోశాన్ని కెసిఆర్ వెళ్లగక్కారు. అలాగే దళిత బంధుపైనా చేవెళ్ల సభలో ఆక్రోశించారు. దళితులంతా తిరుగు బాటు చేయాలన్నారు. ఈ రకంగా కెసిఆర్ తానొక్కడినే దళిత జనోద్ధారకుడినని ప్రచారం చేసుకోవడం మొదలుపెట్టారు. నిజానికి కేసీఆర్ మనసులో దళితుల పట్ల ప్రేమ, గౌరవం ఉండదు. బ్రాహ్మణులకు పాదాభివందనం చేసే కేసీఆర్ దళితులకు ఏ సందర్భంలో కూడా పాదాభివందనం చేయడాన్ని మనం చూడలేదు. బ్రాహ్మణ వర్గానికి చెందిన ప్రణబ్ ముఖర్జీ రాష్ట్రపతిగా ఉన్నప్పుడు, నరసింహన్ రాష్ట్ర గవర్నర్‌గా ఉన్నప్పుడు వారికి పాదాభివందనం చేయడాన్ని మనం చూశాం! అదే సమయంలో దళితుడైన రామ్‌నాథ్ కోవింద్ రాష్ట్రపతిగా ఉన్నప్పుడు ఆయనకు ఒక్కసారి కూడా పాదాభివందనం చేయలేదు. దీన్నిబట్టి దళితులకు కేసీఆర్ మనసులో ఏ స్థానం ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పుడు దేశవ్యాప్తంగా దళితవాదులు పెరగడంతో అంబేడ్కర్‌కు ప్రాధాన్యత ఏర్పడింది. ఈ ప్రాంతం ఆ ప్రాంతం అన్న తేడా లేకుండా దళితులు అందరూ డాక్టర్ అంబేడ్కర్‌ను తమ దైవంగా కొలుస్తున్నారు. అందుకే విగ్రహాన్ని పెట్టి, దళితబంధు పేరుతో బురిడీ కొట్టించే ప్రయత్నాలు చేశారు. దళితుల ఓట్లు గంపగుత్తగా కొల్లగొట్టాలని కేసీఆర్ దృష్టి పడింది. ఆగమేఘాల మీద అత్యంత ఎత్తయిన విగ్రహాన్ని తయారు చేయించారు. 'విగ్రహాలు మీకు?అధికారం మాకు' అని దళితులను మభ్యపెట్టే ప్రయత్నం చేశారు. రాజకీయాల్లో వ్యక్తి పూజకు, వ్యక్తుల్ని విగ్రహాలను చేసి పూజించే సంస్కృతికి అంబేడ్కర్ వ్యతిరేకి. అణగారిన ప్రజలు తమ చైతన్యానికి స్ఫూర్తిగానో, ధిక్కారానికి ప్రతీకగానో అంబేడ్కర్ విగ్రహాలు ఏర్పాటు చేసుకోవడంలో అర్థముంది కానీ, ప్రభుత్వాలు పనిగట్టుకొని భారీ విగ్రహాలను నెలకొల్పడంలో ఏ అర్థమూ లేదు. అది గుజరాత్‌లో పటేల్ విగ్రహమైనా, తెలంగాణ,ఎపిల్లో అంబేడ్కర్ విగ్రహమైనా.. ప్రజల జీవితాల్లో మార్పేమీ ఉండదు. తెలంగాణలో దళితులకు మూడెకరాల భూమి పేరుతో కెసిఆర్ మోసం చేశారు. ఎపిలో కుల హత్యల కేసుల్లో న్యాయం జరగడంలేదు. సబ్ ప్లాన్ అమలుకు నోచుకోలేదు. ఇలా చెప్పుకొంటూ పోతే అడుగడుగునా దగాపడ్డ దళితులే కనిపిస్తారు. ఆ మహానుభావుడ్ని ఆకాశానికెత్తడం వెనుక ఉన్నవి రాజకీయ ప్రయోజనాలేనని దళితులు కూడా గుర్తిస్తున్నారు. తెలంగాణలో వ్యక్తి పూజ ఫలితంగా కేసీఆర్ నియంతలా మారిపోయారు. ఆయన మాటే శాసనంగా చెల్లుబాటు అయ్యేది. అంబేడ్కర్ ఆశయాలకు కట్టుబడాలని ఉద్బోధించే కేసీఆర్ తాను మాత్రం ఆయన ఆశయాలను ఆచరించ లేదు. తాను స్థాపించిన విగ్రహం వద్దకు వెళ్లి నివాళి అర్పించలేదు.అలాంటప్పుడు రేవంత్ రెడ్డిని ఆడిపోసు కోవడంలో అర్థం లేదు. ఓటు బ్యాంకు రాజకీయాల కారణంగానే రాజకీయ నేతలు నిత్యం మహాత్మాగాంధీ, డాక్టర్ అంబేడ్కర్ జపాలు చేస్తున్నారు. అందుకే జ్యోతీరావ్ పూలే విగ్రహం కూడా పెట్టాలని కవిత గట్టిగానే ప్రయత్నం చేసినా..జైలు జీవితం తప్పలేదు. అంబేడ్కర్ విగ్రహాలను భారీ ఎత్తులో నిర్మించినంత మాత్రాన దళితుల కడుపు నిండదు. వారిని మాయ చేయడానికి మాత్రం ఇవి పనికి వస్తాయి. బీసీల అవసరం ఏర్పడితే మహాత్మాపూలే విగ్రహం రూపొందుతుంది. నిజానికి కొన్నేళ్ల క్రితం వరకు జ్యోతీరావ్ పూలేకు తెలంగాణలో అంత ప్రాధాన్యత ఉండేది కాదు. మరుగునపడిన లేదా నిర్లక్ష్యానికి గురైన మహనీయులను రాజకీయ అవసరాలకోసం వాడుకుంటున్నారు. ప్రజలను మభ్యపెట్టడంలో కేసీఆర్, జగన్మోహన్ రెడ్డి ఎవరికెవరూ తీసిపోరు. విశాఖ విమానాశ్రయంలో తనపై హత్యాయత్నం జరిగిందని గత ఎన్నికలకు ముందు జగన్ ప్రజలను నమ్మించగలిగారు. ఇప్పుడు గులకరాయి తగలడంతో ఇదంతా చంద్రబాబు చేసిన పనిగా నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. అదంతా బూటకమని తేలింది. కోడి కత్తి డ్రామా వెలుగులోకి రావడంతో ఆశ్చర్యపోవడం ప్రజల వంతు అయ్యింది. ఈ తరహా ప్రచారమే చేసి ఎన్నికల్లో లబ్ది పొందారు. వివేకా హత్య జరిగినప్పుడు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు పాత్ర ఉందని జనాన్ని నమ్మించే ప్రయత్నం చేశారు. ఫేక్ ప్రచారం ద్వారా లబ్ది పొందడం ఎలాగో తెలుసుకున్న జగన్ అండ్ కో రానున్న ఎన్నికల్లో కూడా లబ్ది పొందడానికై అదే ఫేక్ ప్రచారంపై ఆధారపడుతున్నారు. తెలంగాణలో 17 ఎంపీ సీట్లు మాత్రమే ఉన్నా అందులో ఎవరు విజేతనో తేలనుంది. కాంగ్రెస్‌కు రెండుసీట్లు కూడా రావని కెసిఆర్ అనుకుంటున్నారు. మరోవైపు దళితబంధు గురించి ప్రచారం పెంచి అబ్దిపొంద వచ్చన్న ఆలోచన కూడా కెసిఆర్‌లో ఉంది. తెలంగాణ వనరులు సొంతం చేసుకుంటూ ఆర్థికంగా బలపడ్డ కేసీఆర్ రాజకీయ భవిష్యత్తును తెలంగాణ ప్రజలే తేల్చేశారు. చేసిన తప్పుల కారణంగా ఆయన ఎంతగా వగచినా ప్రజలు నమ్మడం కల్ల.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation



# వైసిపి అరాచక పాలనను అంతం చేద్దాం





- నియోజకవర్గ అభ్యర్థి జయ సూర్యప్రకాశ్ రెడ్డి

**ప్యాపిలి, ఏప్రిల్ 17 (పీపుల్స్ మోటివేషన్):-**

ప్యాపిలి మండలంలోని డిరంగాపురం, బోయవాండ్లపల్లి, రాచవాండ్లపల్లి, జక్కసానికుంట్ల గ్రామాలలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సూర్య ప్రకాష్ రెడ్డి టీడీపీ, జనసేన, బీజేపీలు కలసికట్టుగాసమన్వయంతో పని చేస్తే.. జగన్ రెడ్డికి ఇంటి దారి తప్పదని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. డోన్ నియోజకవర్గానికిసంబంధించి టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులతో కలిసి గ్రామాలలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీలకు చెందిన ముఖ్యనాయకులతో పాటు మండలపార్టీఅధ్యక్షులు, మండల ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్ ఇంచార్జ్ లు, మాజీ ఎంపిపిలు, మాజీ జెడ్పిటీసి లు,హాజరయ్యారు. మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్ కోసం చంద్రబాబు పవన్ కళ్యాణ్ కలిశారని.. అలాగే కేంద్రంలో కూడాబీజేపీ సహకారం ఉండాలని బీజేపీతో కలసి పొత్తు పెట్టుకున్నారన్నారు. ఈమూడు పార్టీలకు రాజకీయ ప్రయోజనాల కంటే రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమన్నారు. అందుకే 2014కాంబినేషన్ మరోసారి రిపీట్ అయిందన్నారు. 2014కంటే ఈసారి వైసీపీపై తీవ్రవ్యతిరేకత ఉందని.. అప్పటి కాంగ్రెస్ పాలన కంటే.. ఇప్పటి జగన్ పాలన మరింతఅధ్వాన్నంగా ఉందన్నారు. ప్రజలు ఎప్పుడు ఎన్నికలు వస్తాయా అని ఎదురు చూస్తున్నారని వ్యాఖ్యానించారు. మన విజయం ఖరారైనప్పటికీ జగన్ రెడ్డి అధికార, అండ బలంఉపయోగించే అవకాశం ఉందని.. దీనిని ఎదుర్కొనేందుకు మన మూడు పార్టీలు కలసి పని చేయాలన్నారు. ఏదైనా పెద్ద కార్యక్రమాలు జరిగినప్పుడు అందరం కలసి వెళ్లామని.. మిగిలిన సమయాల్లో ఎక్కడికక్కడ వారి ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఇటు బీజేపీ, జనసేన నాయకులు కూడా అంతా కలిసి కట్టుగా పని చేసి..డోన్ లో టీడీపీని భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు.డోన్ నియోజకవర్గంలో వైసీపీ నుంచి ఆగని వలసలు డోన్ నియోజకవర్గంలో వైసీపీ నుంచి వలసలు ఏమాత్రం ఆగడం లేదు. తెలుగుదేశం పార్టీలోకి విస్తృతంగా నాయకులు వచ్చి చేరుతున్నారు. ఇతర కార్యకర్తలు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీలోకి చేరారు. అలాగే మండలానికి చెందిన పలువురు కీలక నాయకులు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. వీరందరికీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. నాయకులనుద్దేశించి మాట్లాడుతూ పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికీ కొత్త పాత అన్న తేడా లేకుండా కలసి కట్టుగా పని చేయాలసి సూచించారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా తాము ఉన్నామని.. పార్టీ విజయం కోసం పని చేయాలన్నారు. బోయవాండ్ల పల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీరాములు,రాజు,బాల రంగడు,రాచవాండ్ల పల్లె గ్రామం లక్ష్మి రెడ్డి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి వై నాగేశ్వర రావు యాదవ్,మాజీ ఎంపీపీ టి శ్రీనివాసులు,టిడిపి మండల అధ్యక్షుడు రామసుబ్బయ్య లాయర్ భాస్కర్ నాయుడు,అలె బాద్ ప్రసాద్,చంద్ర పల్లి ఆచారి, డి.నాగేశ్వర రావు యాదవ్,గుడిపాడు వెంకటరెడ్డి పోతుదొడ్డి పుల్లారెడ్డి,నారాయణ,టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 18వ తేది నుండి నామినేషన్ ప్రక్రియ ప్రారంభం





- ఏప్రిల్ 18వ తేది నుండి 25వ తేది వరకు నామినేషన్ల స్వీకరణ
- ఏప్రిల్ 29వ తేది నామినేషన్ల ఉపసంహరణ
- జిల్లా కలెక్టర్ / జిల్లా ఎన్నికల అధికారి డా జి.సృజన

**కర్నూలు, ఏప్రిల్ 17 (పీపుల్స్ మోటివేషన్):-**

ఏప్రిల్ 18వ తేది నుండి నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కానుందని, నామినేషన్ల ప్రక్రియలో ఎన్నికల నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా జి.సృజన పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని సమాచార శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ ను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ప్రారంభించారు.. అనంతరం నామినేషన్ల ప్రక్రియ, ఎన్నికల సంసిద్ధత పై కలెక్టర్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 18వ తేదిన సార్వత్రిక ఎన్నికలు-2024కు సంబంధించి కర్నూలు పార్లమెంటు, కర్నూలు పార్లమెంటు లో ఉండే 7 అసెంబ్లీ స్థానాలు, నంద్యాల పార్లమెంటులో భాగంగా ఉండే పాణ్యం నియోజకవర్గానికి కూడా నోటిఫికేషన్ జారీ చేయడం జరుగుతుందన్నారు. 8 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన 8 మంది రిటర్నింగ్ అధికారులతో పాటు కర్నూలు పార్లమెంట్ కి సంబంధించి రిటర్నింగ్ అధికారిగా ఉండే తనతో సహా ఏప్రిల్ 18వ తేది ఉదయం 11 గంటల నుండి నామినేషన్లు తీసుకొనుటకు సిద్ధంగా ఉంటామన్నారు. ఏప్రిల్ 18వ తేది నుంచి ఏప్రిల్ 25వ తేది వరకు ఉ.11గం.ల నుండి మ.3గం.ల వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందన్నారు. నామినేషన్లు ఆదివారం, ప్రభుత్వ సెలవు రోజుల్లో స్వీకరించే అవకాశం ఉండదన్నారు.. నామినేషన్లు వేసే వారు మధ్యాహ్నం 3 గంటల లోపు రావాలని, 3 గంటల తర్వాత క్యూ లైన్ లో ఉండే వారికి టోకెన్స్ ఇచ్చి వారి నుండి నామినేషన్లు స్వీకరిస్తామన్నారు. మధ్యాహ్నం 3 గంటల తర్వాత వస్తే నామినేషన్లు స్వీకరించడం జరగదన్నారు. ఏప్రిల్ 25వ తేది నాటికి జిల్లాకు కేటాయించిన జనరల్ అబ్జర్వర్లు వస్తారని, ఏప్రిల్ 25 వ తేది నాటికి నామినేషన్లు స్వీకరించే ప్రక్రియ పూర్తయిన తర్వాత ఏప్రిల్ 26 వ తేదిన అబ్జర్వర్ల ఆధ్వర్యంలో సంబంధిత రిటర్నింగ్ అధికారులు నామినేషన్లను స్క్రూటినీ చేయడం జరుగుతుందన్నారు. నామినేషన్ ఉపసంహరణ చేసుకోవాలంటే ఏప్రిల్ 29తేది వరకు సమయం ఉందన్నారు. నామినేషన్ ఉపసంహరణ ప్రక్రియ పూర్తయినప్పటి నుండి ప్రింటింగ్ చేయించడం, పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయించడం, ఈవీఎంలు కమిషనింగ్ చేసుకోవడం, పిఓ, ఏపిఓ లకు మరొకసారి శిక్షణ తరగతులను నిర్వహించుకోవడం లాంటి కార్యక్రమాలను ప్రణాళిక రూపొందించుకోవడం జరిగిందన్నారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో ఆన్లైన్లోనూ నామినేషన్లు సమర్పించే వెసులుబాటును ఎన్నికల కమిషన్ సువిధ పోర్టల్లో కల్పించిందని, ఆన్లైన్లో నామినేషన్లు సమర్పించినప్పటికీ సంబంధిత పత్రాలను ఫిజికల్ గా సంబంధిత నియోజకవర్గ ఆర్వోలకు చివరి నామినేషన్ తేది నాటికి అందజేయాల్సి ఉంటుందని, సమర్పించని యెడల నామినేషన్ గా పరిగణించబడదని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ శాతాన్ని గతంలో కంటే ఎక్కువగా తీసుకొని వచ్చేందుకు స్వీప్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, ముఖ్యంగా గత ఎన్నికల్లో కర్నూలు, ఆదోని నియోజకవర్గాలలో పోలింగ్ శాతం చాలా తక్కువగా నమోదయిందని అందుకుగాను ఈ నియోజకవర్గాల మీద ప్రత్యేక దృష్టి సారించి ఏ పోలింగ్ కేంద్రంలో తక్కువ శాతం పోలింగ్ నమోదయిందో సంబంధిత పరిసరాలలో ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, అంతే కాకుండా వీడియో, నాటకాలు, పాటల రూపంలో స్వీప్ యాక్టివిటీ కార్యక్రమాలు నిర్వహించి కర్నూలు జిల్లాలో పోలింగ్ శాతాన్ని పెంచేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. సివిజిల్ లో ఫిర్యాదులను నిర్ణీత సమయంలో పరిష్కరించడంలో గతంలో జిల్లా యావరేజ్ 64 శాతం ఉండేదని, ఇప్పుడు 89 శాతానికి పురోగతి తీసుకొని రావడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. న్నికల నియమావళి ప్రవర్తనకు వ్యతిరేకంగా ప్రవర్తించిన 40 మంది వాలంటీర్లను తొలగించామన్నారు. 294 మంది వాలంటీర్లు రాజీనామా చేశారని కలెక్టర్ పేర్కొన్నారు. కర్నూలు జిల్లాకు 2 ఇంటర్ స్టేట్ బార్డర్లు ఉన్నందున క్యాష్, లిక్కర్ మూమెంట్ ఎక్కువగా ఉంటుందనే భావనతో జిల్లాలో ఉన్న 2, 204 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందన్నారు.. ఎన్నికల కమిషన్ నుండి ఎన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయాలనే అంశంపై స్పష్టత వచ్చిన వెంటనే ఆ మేరకు వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు. వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయని పోలింగ్ కేంద్రాల్లో మైక్రో అబ్జర్వర్లను, వీడియో గ్రాఫర్లను, పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు త్రాగునీరు, షెడ్, పిడబ్ల్యుడి ఓటర్లకు వీల్ చైర్లు ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎన్నికల పోలింగ్ విధులకు కేటాయించిన సిబ్బందిలో ఆరోగ్య సమస్యలు ఉన్నాయని, విధులు నిర్వహించలేమని మొదటి విడత లో 400 మంది దరఖాస్తు చేసుకుంటే అందులో 190 మంది కేసులు జెన్యూన్ గా ఉన్నందున వారికి మినహాయించడం జరిగిందని, అదే విధంగా నిన్న కూడా 800 మంది దరఖాస్తు చేసుకున్నారని వారికి వైద్య పరీక్షలు నిర్వహించి జెన్యూన్ గా ఉంటే తప్పకుండా మినహాయించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు జయమ్మ, జిల్లా బిసి సంక్షేమ అధికారి మరియు మీడియా నోడల్ అధికారి వెంకటలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గుండ్లకొండలో హోరాహోరీగా కబడ్డీ పోటీలు



**దేవనకొండ, ఏప్రిల్ 17 (పీపుల్స్ మోటివేషన్):-**

దేవనకొండ మండల పరిధిలోని గుండ్లకొండ గ్రామంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా అంతర్రాష్ట్ర కబడ్డీ పోటీలను నిర్వహించారు. పోటీల్లో గోనెగండ్ల జట్టు విజేతగా నిలిచారు. విజేతకు మొదటి బహుమతిగా రూ.20,000 టీవీ9 రిపోర్టర్ మధుసూదన్ గౌడ్ అందించారు. రెండో స్థానంలో గుండ్లకొండ జట్టు, మూడో స్థానంలో నునుసరాళ్ళ నిలిచాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తును కల్పించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వంటగ్యాస్ సిలిండర్ల లీకేజీతో జాగ్రత్త





**పత్తికొండ, ఏప్రిల్ 17 (పీపుల్స్ మోటివేషన్):-**

వంటగ్యాస్ సిలిండర్ల లీకేజీ తో జరిగే అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక శాఖ అధికారి ఏ. దినకర్ బాబు సూచించారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఆదోని రోడ్డులో గల సవరమ్మ కాలనీ, సిద్ధం పెట్రోల్ పంపు నందు ప్రజలకు అగ్ని ప్రమాదాలను నివారించేందుకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అగ్ని ప్రమాదాల వల్ల మంటలు వ్యాపిస్తే తీసుకోవాల్సిన తక్షణ చర్యలపై డెమో చేసి చూపించారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది లీడింగ్ ఫైర్ మాన్ వెంకటేశ్వర్ రెడ్డి, చంద్రమోహన్,మున్నాభాష, సూర్య ప్రకాష్, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కడుమూరులో జయహో బీసీ కార్యక్రమం



**మిడుతూరు, ఏప్రిల్ 17 (పీపుల్స్ మోటివేషన్):-**

మిడుతూరు మండలం కడుమూరు గ్రామంలో సుధాకర్ రెడ్డి, మండల కన్వీనర్ రమేష్ రెడ్డి, ఆధ్వర్యంలో బుధవారం జయహో బీసీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల పార్లమెంట్ టిడిపి నాయకులు మాండ్ర లింగారెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయ సూర్య, పాల్గొన్నారు. ఈ సందర్భంగా జయ సూర్య మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం బీసీలకు ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వకుండా బీసీలకు అందించే సంక్షేమ పథకాలు మరియు ఆదరణ పథకాలను రద్దు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని ఆయన విమర్శించారు . ఈ ప్రభుత్వంలో దాదాపు 74 మంది బీసీలు హత్య గావించబడితే ఎటువంటి చర్య తీసుకోలేదు మరియు ఎన్నికల మేనిఫెస్టోలో అనేక రకాల హామీలు ఇచ్చి ఏ ఒక్కటి పూర్తి చేయలేని దుర్మార్గ పాలన ఈ వైసీపీ ప్రభుత్వానిది అని మండిపడ్డారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ను గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి, పుల్లన్న, గోకారి, వెంకటరెడ్డి ,సర్వోత్తమ రెడ్డి, సుధాకర్ సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## టిడిపిలోకి భారీ చేరికలు..

**ఓర్వకల్లు, ఏప్రిల్ 17 (పీపుల్స్ మోటివేషన్):-**



ఓర్వకల్లు మండలం సోమయాజుల పల్లె గ్రామానికి చెందిన వైయేస్సార్ పార్టీ కి చెందిన ముఖ్య నాయకులు శీను, పెద్దోడు, సుబ్బారాయుడు, రామచంద్రుడు,మద్దయ్య, రామకృష్ణ, చిన్న రామచంద్రుడు, శ్రీ రామ్ తో పాటు పలు కుటుంబాలు వైసిపి ని వీడి గౌరు చరిత రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీ లో చేరడం జరిగింది. వీరందరిని చరితమ్మ పసుపు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు పాలకొలను సుధాకర్ రెడ్డి, హుసేనాపురం సర్పంచ్ పెద్ద స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కష్టాలు తీరిపోవాలని శ్రీరాముడిని కోరుకున్నా..

**కర్నూలు టిడిపి అభ్యర్థి టి.జి భరత్**

**శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్న టి.జి భరత్**





**కర్నూలు, ఏప్రిల్ 17 (పీపుల్స్ మోటివేషన్):-**

కర్నూలు నగరంలోని పలు ఆలయాల్లో నిర్వహించిన శ్రీరామ నవమి వేడుకల్లో కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ పాల్గొన్నారు. ముందుగా కొత్తపేట కోదండ రామ స్వామి ఆలయంలో పూజలో పాల్గొన్నారు. అనంతరం షరాఫ్ బజార్, పాతబస్టాండు, మించిన్ బజార్, పూలబజార్, దండగేరి, పెద్ద పడఖానా, బాపూజీ నగర్, బుధవారపేట, శ్రీరామ్ నగర్, బి.క్యాంపు విజ్ఞాన మందిర్, అరోరా నగర్ రాజరాజేశ్వరి ఆలయం, సీతారాం నగర్, పాతబస్టాండులోని ఆలయాలను సందర్శించారు. అక్కడ నిర్వహించిన సీతారాముల కల్యాణంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం భక్తులకు భోజనం వడ్డించారు. కర్నూలు నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని తాను కోరుకున్నట్లు టి.జి భరత్ తెలిపారు. ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న నీటి కష్టాలు తీరిపోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కర్నూలు ఇంచార్జి సూర్యప్రకాష్, జనసేన ఇంచార్జి అర్షద్, తదితరులు పాల్గొన్నారు.

## వరి పంటను కాల్చిన గుర్తు తెలియని దుండగులు



**గడివేముల, ఏప్రిల్ 17 (పీపుల్స్ మోటివేషన్):-**

గడివేముల మండలం తిరుపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త చింతకాయల గిరిబాబు వరి పంటను గుర్తు తెలియని వ్యక్తులు బుధవారం కాల్చివేశారు. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ సుమారు 40 బస్తాల ఆస్తి నష్టం జరిగిందని ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందేలా చూడాలని వారు కోరారు.

# ప్రతి భారతీయుడు గర్వపడిన వేళ అయోధ్య రామ మందిర నిర్మాణం






- **భారతీయులందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు**
- **కొట్టె మల్లికార్జున బిజెపి యువ నాయకులు**

**డోన్, ఏప్రిల్ 17 (పీపుల్స్ మోటివేషన్):-**

దేశవ్యాప్తంగా 500 సంవత్సరాలుగా ఎంతో మంది రామభక్తులు ఎదురుచూసిన చిరకాల స్వప్నం కొన్ని నెలల కిందట జనవరి 22 2024 న నెరవేరిన విషయం అందరికి తెలిసిందే. బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున మాట్లాడుతూ అయోధ్య రామ మందిర నిర్మాణం చేపట్టిన సందర్భంగా రామ్ లల్లా బాల రాముడి విగ్రహ ప్రతిష్ఠ తర్వాత జరుగుతున్న తొలి శ్రీరామ నవమి వేడుకలు దేశ వ్యాప్తంగా అట్టహాసంగా జరుగుతుండడం శుభపరిణామం. అదేవిధంగా శ్రీరామ నవమి రోజున అయోధ్యలో ఉన్నటువంటి బాలరాముడు విగ్రహం పై సూర్యకిరణాలు ప్రసరించడం అద్భుతమైన ఘట్టం గా చరిత్రలో నిలిచిపోతుంది.నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గం మా స్వంత గ్రామం సీసంగుంతలలో గ్రామ పెద్దలు సమక్షంలో, గ్రామ ప్రజల మధ్య సీతా దేవి సమేత శ్రీరాముల వారి కల్యాణం ఘనంగా జరిగింది. తదనంతరం గ్రామానికి చెందిన రామిరెడ్డి మరియు ఇతర గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. గ్రామ ప్రజలు అందరికీ శ్రీరామ్ యూత్ కమిటీ యువకులు అన్నదాన కార్యక్రమం సజావుగా జరిగేలా పెద్ద ఎత్తున చర్యలు తీసుకొని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డి గారి రామకృష్ణ రెడ్డి, గాజ రామకృష్ణ, రంగ స్వామి,గోవిందు,కొట్టె వీరయ్య,కొట్టె శివన్న, బి.అయ్యన్న, గోవిందు, చింతలయ్య, స్ఫూర్తి సేవ మధు, అలా సురేష్, కొట్టె సతీష్, మధు రవికుమార్, రాంభూపాల్ రెడ్డి, రాధాకృష్ణ, పూజారి అనిల్ శర్మ, సూర్య స్వామి తో పాటు, ఇతర గ్రామ పెద్దలు, ప్రజలు, మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వండి: కర్నూలు టీడీపీ అభ్యర్థి టీజీ భరత్









- **లక్ష్మీ నగర్‌లో టీజీ భరత్ భరోసా యాత్ర**

**కర్నూలు, ఏప్రిల్ 17 (పీపుల్స్ మోటివేషన్):-**

ఎమ్మెల్యేగా తనకు ఒక అవకాశం ఇవ్వాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ ప్రజలను కోరారు. నగరంలోని 24వ వార్డు లక్ష్మీ నగర్, మద్దూర్ నగర్‌లో ఆయన టీజీ భరత్ భరోసా యాత్ర కార్యక్రమం చేపట్టారు. ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలన్నారు. కర్నూలును అభివృద్ధి చేసేందుకు తాను రాజకీయాల్లోకి వచ్చానని.. తనను గెలిపిస్తే ప్రజలందరికీ మేలు చేస్తానని హామీ ఇచ్చారు. ఐదేళ్లపాటు పాలించిన వైసీపీ కర్నూల్‌లో ఎక్కడ చూసినా సమస్యలనే మిగిల్చిందని మండిపడ్డారు. నగరంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని.. తాగునీరు సమయానికి రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నగరవాసులకు సరిపడా నీటిని నిలువ చేసుకునేందుకు ఎస్ఎస్ ట్యాంక్ తప్పా.. మరొక ప్రత్యాయం లేదన్నారు. తన తండ్రి టీజీ వెంకటేష్ అధికారంలో ఉన్నప్పుడు చెక్ డ్యామ్ కట్టాలని జీవో తీసుకువచ్చారని.. అయితే ఆయన ఓడిపోయిన తర్వాత వచ్చిన పాలకులు ఆ జీవో గురించి పట్టించుకోలేదన్నారు. తాను గెలిచిన తర్వాత ఐదేళ్లలో కర్నూలు ప్రజలకు తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తానని టీజీ భరత్ హామీ ఇచ్చారు. పేద ప్రజలు ఇబ్బందులు లేకుండా జీవనం సాగించేలా తమ ప్రభుత్వ పాలన ఉంటుందన్నారు. ఇక కర్నూలు ప్రజల అవసరాలు, ఆలోచనలను బట్టి తాను ఆరు గ్యారెంటీలు తీసుకువచ్చానని చెప్పారు. ఐదేళ్లలో వీటిని తప్పకుండా అమలు చేస్తానన్నారు. అధికారంలో ఉన్నా, లేకపోయినా కర్నూల్ ప్రజలకు సేవ చేస్తున్నామని చెప్పారు. అయితే పవర్ ఉంటే మరింత ఎక్కువ అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంటుందని టీజీ భరత్ తెలిపారు. స్థానికంగా ఉండి కర్నూలు ప్రజల సమస్యలు తెలిసిన వ్యక్తి అయిన తనకు తప్పకుండా ఓటు వేయాలని ఆయన కోరారు.

**టీజీ భరత్ కు ఘన స్వాగతం..**

టీజీ భరత్ భరోసా యాత్ర పేరుతో లక్ష్మీ నగర్‌లో పర్యటించిన టీజీ భరత్‌కు ప్రజల నుంచి ఘన స్వాగతం లభించింది. యాత్ర ప్రారంభం నుంచి మహిళలు మంగళహారతులు ఇచ్చి ఆయనను వీధి వీధి వద్ద ఆయనకు స్వాగతం పలికారు. ఏ వీధికి వెళ్లినా పూలమాలలు వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. తెలుగుదేశం తమ ఇంటి పేరు లాంటిదని తాము ఉన్నంతవరకు సైకిల్ గుర్తుకే ఓటు వేసి గెలిపిస్తామని మహిళలు ఆయనతో చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రవణమ్మ, సీనియర్ నాయకులు స్వామి రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బషీర్, జనసేన ఇంఛార్జి అర్షద్, కాపునాడు రాష్ట్ర అధ్యక్షుడు ఆర్జా రామకృష్ణ, టీడీపీ నాయకులు లక్ష్మణరావు, పర్వీనీసా, ఉపేంద్ర, విశ్వనాథ్, సునీల్, ఎల్లప్ప, గుణ, షేక్షా, భాను, జ్యోతి, జనసేన రాయలసీమ ఎన్నికల కన్వీనర్ పవన్, టీడీపీ సీనియర్ నాయకులు, బూత్ ఇంఛార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
గురువారం । ఏప్రిల్ । 18 । 2024
జనరల్ న్యూస్ 05

# ఆ శాఖ ప్రజలకు శాపమేనా ?

**నర్సంపేట, ఏప్రిల్ 17 (పీపుల్స్ మోటివేషన్):-**

నిషేధిత,అక్రమ వ్యాపారాలకు, అంతం మొందించడానికి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం శాఖ ను ఏర్పరిస్తే ఆ శాఖ అధికారులు మాత్రం ప్రభుత్వ నిబంధనలను, నియమాలను, తుంగలో తొక్కుతు ఆ శాఖ పని తీరు కు ప్రజలు వాపోతున్నారు,అరికట్టవలసిన వారే ఆ వ్యాపారాలకు సహకరిస్తున్నారు అంటూ ఆరోపణలు వొస్తున మాకేం కాదంటూ "మామూలుగా" తీసుకుంటున్న ఆ అధికారులు. ఎన్నికల కోడ్ పడిన కొండే విరిగి పడిన ప్రతీ నెల వొచ్చేది వస్తూనే వుండాలి అన్నట్టు వుంది ఆ శాఖ పని తీరు, డబ్బు కు ప్రతి రూపమే ఆ శాఖ పని తీరు అన్నట్టు వుంది.ఆని అరోపణలు అకండాలు దాటుతున్న మాకేం సంబంధం లేదు అన్నట్టు గా వుంది ఆ శాఖ పని తీరు. నర్సంపేట టౌన్ లోనే త్రిమూర్తులు ... ఆరు మండలలాని అక్రమంగా సరఫరా చేస్తూ అక్రమ వ్యాపారాలే ధ్యేయంగా బహిరంగంగా విక్రయిస్తున్న పరువలేదులే అనుకుంటూ ప్రక్కకి వెళ్తున్న అదికారులు. అంటూ ఆరోపణలు వస్తున్నాయి.

**అరోపణలు అవాస్తవాల... వాస్తవాల.....?**

సూర్యుడు తూర్పు ఊదయిస్తాడు అన్నది ఎంత నిజమో నెల వారి మామూళ్లు ఇస్తునం అన్నది కూడా అంతే నిజం అంటూ ఆరోపణలు వస్తున్న చాలా తేలికగా తీసుకుంటున్న అధికారులు. మరీ ఆ యెక్క అరోపణలు అవాస్తవాలు అయితే అధికారులు స్పందించి అక్రమ వ్యాపారాలని నిర్మూలించి అరోపణలు ఆని అవాస్తవాలు ఆని ప్రజలకు నమ్మకం కలిగేలా చేస్తారా , ఎవరూ ఏం అనుకుంటే మాకు ఎంది అన్నట్టుగా వుంటారా, అన్నది వేచి చూడాల్సిందే నా....? అక్రమ వ్యాపారాలు. నిషేధాలు,ప్రభుత్వం నిర్మూలన చేద్దాం అనుకున్న ఆ శాఖ అధికారులు ఎమ్ అనుకుంటున్నారో మరీ....?

# ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు






**నర్సంపేట, ఏప్రిల్ 17 (పీపుల్స్ మోటివేషన్):-**

బుదవారం రోజున నర్సంపేట పట్టణం లోని గాంధీనగర్ రామాలయం గుడి ఆవరణలో లోని సాయిబాబా గుడి అవరణలో జరిగిన సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగ రంగవైభవంగా జరిగిందీ. ఈ కార్య క్రమం లో పాల్గొన్న నియోజకవర్గ నాయకులు డా,,గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ,వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే కంటెస్టెంట్ కంభంపాటి పుల్లారావు, నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, నర్సంపేట రూరల్ అధ్యక్షులు గంగిడి మహేందర్ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షులు బాల్నే జగన్, పట్టణ ప్రధాన కార్యదర్శులు కొంపెల్లి రాజు,గూడూరు సందీప్, యువ మొర్చ పట్టణ అధ్యక్షులు అచ్చ దయాకర్, నియోజవర్గ ఐటీ%d% సోషల్ మీడియా కన్వీనర్ కోమండ్ల సప్తగిరి రెడ్డి, యువ మోర్చ నియోజవర్గ నాయకులు కొంకిస విఘ్నేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ములిక వైద్యాన్ని ప్రోత్సహించాలి

**నేక్కొండ, ఏప్రిల్ 17 (పీపుల్స్ మోటివేషన్):-**



అంతరించిపోతున్న మూలికా వైద్యాన్ని ప్రోత్సహించి బ్రతికించాలని అంతర్జాతీయ మూలికా వైద్యుల దినోత్సవం ను పురస్కరించుకొని ప్రముఖ వైద్యులు బాల్నే పార్థు అన్నారు. ఆయన మాట్లాడుతూ నేడు యావత్ దేశంలో అంతరించిపోతున్న మూలికా వైద్యాన్ని బ్రతికించు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన అన్నారు. ఆలాగే నాటి రాజుల కాలంలో రాజ వైద్యులు ఉండేవారని వారు మూలికా వైద్యం తోనే అన్ని రుగ్మతలను కాపాడే వారిని మన పూర్వీకులు అమ్మమ్మలు, నానమ్మలు, తాతయ్యలు, వంటింటి, పెరటి, వైద్యం చేసేవారని రకరకాల మూలికలతో వైద్యం చేసే వారిని ఆ మూలికా వైద్యాన్ని బ్రతికించు కోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న ఆయుర్వేద వైద్య శాలలపై దృష్టి సా రించి ఆ వైద్యశాల ద్వారా ప్రజలకు మూలికా వైద్యం విధిగా సమకూర్చాలని అందుకోసం ఆయుర్వేద వైద్యశాలలను విస్తరించి ప్రస్తుతం ఉన్న ఆయుర్వేద వైద్యశాలలో మౌలిక వసతులు కల్పించాలని మన భారతీయ మూలికా వైద్యం ఎలాంటిదో మనం ఈ మధ్య కాలంలోనే ప్రపంచం ఎదుర్కొన్న కరోనా సమయంలో చవి చూశామని అప్పుడు చాలా కుటుంబాలు ఇంట్లోనే మూలిక వైద్యం చేసుకున్నారని ఆయన గుర్తు చేశారు.

# కన్నులపండువగా శోభాయాత్ర

- సీతారామ్ బాగ్ నుంచి యాత్ర ప్రారంభం
- భారీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు
- చేతివాటం ప్రదర్శించిన దొంగలు

**హైదరాబాద్, ఏప్రిల్17(పీపుల్స్ మోటివేషన్):**

శ్రీరామనవమి సందర్భంగా జంట నగరాల్లో శోభాయాత్ర కన్నులపండువగా సాగింది. పోలీసులు భారీబందోబస్తు ఏర్పాట్లు చేశారు. ధూల్‌పేట్ సీతారాంబాగ్ నుంచి కోఠి హనుమాన్ వ్యాయామశాల వరకు యాత్ర సాగింది. జైశ్రీరామ్ నినాదాలు మార్మోగాయి. కాషాయ జెండాలు పూని యువత శోభాయాత్రలో పాల్గొంది. ఈ మార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. వెయ్యి మంది పోలీసులతో భద్రత కల్పించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. భాగ్యనగర్ శ్రీరామనవమి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో భవ్య శోభాయాత్ర కొనసాగింది. కాషాచ జెండాలు పూని యువతతో పాటు స్త్రీలు కూడా పెద్ద ఎత్తున పాల్గొన్నారు. శాంతిభద్రతలకు భంగం కలగకుండా పోలీసులు సూచించిన మార్గంలోనే యాత్ర నిర్వహించాలని హైకోర్టు మంగళవారం స్పష్టం చేసింది. గోషామహల్, సుల్తాన్‌బజార్ ఠాణాల పరిధిలోని పలు ప్రాంతాల్లో రాత్రి 11.30 గంటలకు వరకు అవసరం మేరకు ట్రాఫిక్ మళ్లిస్తామని నగర పోలీసు కమిషనర్ తెలిపారు. రామనవమి సందర్భంగా భాగ్యనగర్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శ్రీరాముని శోభాయాత్ర జరుగుతున్న విషయం తెలిసిందే. ధూల్‌పేట్ సీతారాంబాగ్ నుంచి కోఠి హనుమాన్ వ్యాయామశాల వరకు ఈ యాత్ర సాగింది. శోభాయాత్ర జరిగే ప్రాంతాలలో పోలీసులు భారీగా మోహరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకున్నారు. అయితే, శోభాయాత్రలో పాల్గొన్న భక్తులకు దొంగల బెడద తప్పలేదు. శ్రీరాముని శోభాయాత్రలో దొంగలు చేతివాటం ప్రదర్శించారు. భక్తుల ఫోన్లు, పర్సులు, మెడలో చైన్లు దోచేసారు. అలానే ఓ దొంగ మహిళ మెడలో నుంచి గోల్డ్ చైన్ తెంపుతుండగా తోటి భక్తులు పట్టుకున్నారు. ఇలాంటి ఘటనలపై మంగళ్‌హాట్ పీఎస్‌లో ఇప్పటికే 35 ఫిర్యాదులు అందినట్లు తెలుస్తోంది. దొంగల పట్ల భక్తులు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరించారు.

# హోంమంత్రిని అయివుంటే జగదీశ్‌ను బొక్కలో తోసేవాడిని

- మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**నల్లగొండ, ఏప్రిల్17(పీపుల్స్ మోటివేషన్):**

మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను రాష్ట్ర హోంమంత్రినైతే బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని ఆరెస్ట్ చేసేవాడినని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ కుటుంబం దోచుకున్న దాన్నంతా కక్కించి జైల్లో పెట్టిస్తామని అన్నారు. వచ్చే సంవత్సరం కవిత జైల్లోనే బతుకమ్మ ఆడుతదని చెప్పారు. నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల సన్నాక సమావేశంలో భాగంగా నకిరేకల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ భారీ ర్యాలీలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. నకిరేకల్ నియోజకవర్గం తాను పుట్టిన గడ్డ అని అన్నారు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. నకిరేకల్, మునుగోడు తనకు రెండు కళ్ళ లాంటివని చెప్పుకొచ్చారు. సూర్యపేటపై తాను గట్టిగా ఫోకస్ పెడితే జగదీశ్ రెడ్డి ఓడిపోయేవాడని ఏద్దేవా చేశారు. బడుగు, బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ న్యాయం చేస్తుందన్నారు రాజగోపాల్ రెడ్డి. కులం,మతం పేరుతో వచ్చే వాళ్ళని నమ్మవద్దన్నారు. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ శ్రీరామరక్ష అని చెప్పుకొచ్చారు. తెలంగాణ కోసం కోమటిరెడ్డి బ్రదర్స్ పదవుల త్యాగాలు చేశారని తెలిపారు. 20 ఏళ్ల నుండి చామల కిరణ్ కుమార్ రెడ్డి యూత్ కాంగ్రెస్ లో పనిచేస్తుండని అతని గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# అట్టహాసంగా బిజెపి అభ్యర్థుల నామినేషన్లు

**హైదరాబాద్, ఏప్రిల్17(పీపుల్స్ మోటివేషన్):**

తెలంగాణ రాష్ట్రంలో త్వరలో పార్లమెంట్ ఎన్నికలు జరుగనున్నాయి. గురువారం నుంచి నామినేషన్ల ఘట్టం కూడా మొదలుకానుంది. దీంతో ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థులు నామినేషన్ల దాఖలు చేసేందుకు సిద్ధమయ్యారు. అయితే ఈ కార్యక్రమాన్ని అట్టహాసంగా చేపట్టాలని నిర్ణయించారు. నామినేషన్లు వేసే అబ్యర్థుల కార్యక్రమంలో పలువురు కేంద్ర మంత్రులు పాల్గొనేలా ప్లాన్ చేశారు. తెలంగాణ బీజేపీ నామినేషన్లపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈసారి సరికొత్త రీతిలో నామినేషన్లను వేయించాలని బీజేపీ నిర్ణయించింది. నామినేషన్ కార్యక్రమాలను గ్రాండ్‌గా నిర్వహించేలా ప్రణాళికను బీజేపీ రూపొందించింది. అభ్యర్థుల నామినేషన్‌లకు గెస్ట్‌లుగా బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, డిప్యూటీ సీఎంలు వచ్చేలా ఎ÷-లాన్ చేసింది. అనుకున్నదే తడువుగా జాతీయ నేతలకు స్టేట్ బీజేపీ ఆహ్వానాలు పంపింది కూడా.

# అంగరంగ వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

- సీతారాముల కళ్యాణాన్ని వీక్షిస్తున్న భక్తులు



**నంద్యాల/రుద్రవరం, ఏప్రిల్ 17 (పీపుల్స్ మోటివేషన్):-**

మండల పరిధిలోని పలు గ్రామాలలో బుధవారం శ్రీరామనవమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. మండల కేంద్రంలో అమ్మవారి శాల సమీపంలో శ్రీ పట్టాభిరామ ఆలయం, ఎర్రగుడిదిన్నె లోని శ్రీరామాలయంలో అప్పనపల్లి లోని రామాలయంలో పెద్ద కంబలూరు లోని కోదండ రామాలయంలో సీతారాముల కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టాలమ్మ క్షేత్రం చైర్మన్ గంగుల మనోహర్ రెడ్డి దంపతులు వేద పండితుల మంత్రోర్చన మధ్య సీతారాములకు సాంప్రదాయబద్ధంగా కళ్యాణం నిర్వహించారు. ఈ వేడుకలకు గ్రామంలోని పలువురు పెద్దలు హాజరయ్యారు. అలాగే రుద్రవరంలోని పట్టాభి రామాలయంలో చోలవేటి వారి ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం ను పండితులు సంప్రదాయపబద్ధంగా నిర్వహించారు. ఈ కళ్యాణమును తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. సీతారాముల కళ్యాణాన్ని వీక్షించిన భక్తాదులందరికీ పండితులు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# ఆర్థిక సాయం చేసిన ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి

**శ్రీరంగాపూర్ /వనపర్తి, ఏప్రిల్ 17 (పీపుల్స్ మోటివేషన్):-**



శ్రీరంగాపూర్ మండల కేంద్రం లో శెట్టిమోని రామన్న మరణం తెలుసుకున్న రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి వనపర్తి జిల్లా అధ్యక్షుడు శ్రీరంగాపూర్ జడ్పిటిసి ఎం రాజేం ద్రప్రసాద్ యాదవ్ పరామర్శించి వారికి మనోధైర్యం ఆర్థిక సహాయం మరియు ప్రభుత్వ పరంగా ఆదుకోవడం జరుగు తుంది అని చెప్పడం జరిగింది వారితో పాటు. ఈ కార్యక్రమంలో మండల రైతు కమిటీ అధ్యక్షుడు, పి.రాములు రామచందర్, గ్రామ ఎస్సీ సెల్ శీను, మద్దిలేటి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ వేడుకల్లో పాల్గొన్న వనపర్తి జిల్లా అధ్యక్షుడు



**శ్రీరంగాపూర్ /వనపర్తి ,ఏప్రిల్ 17 (పీపుల్స్ మోటివేషన్):-**

శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో శ్రీ రంగనాయక స్వామి దేవస్థానంలో శ్రీ సీత రాముల కళ్యాణం వేడుకలో పాల్గొన్న వనపర్తి జిల్లా అధ్యక్షుడు శ్రీరంగాపూర్ జడ్పిటిసి ఏం రాజేంద్రప్రసాద్ యాదవ్ వారితోపాటు ఎస్సీ సెల్ శీను. తదితరులు పాల్గొని ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది.

# ఘనంగా సీతారాముల కళ్యాణం



**శ్రీరంగాపూర్/ వనపర్తి, ఏప్రిల్ 17 (పీపుల్స్ మోటివేషన్):-**

శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి గుడిలో సీతారాముల కల్యాణ మహోత్సవానికి వనపర్తి శాసనసభ్యులు తుడిమేగా రెడ్డి అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు ముందుండి జరిపినందుకు ధన్యవాదాలు ఇట్టి కార్యక్రమంలో శ్రీహరి మిత్రబృందం మరియు హనుమాన్ బృందం మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

## 21న మహావీర్ జయంతి

- మాంసం దుకాణాల మూసివేతకు ఆదేశం

**హైదరాబాద్, ఏప్రిల్17(పీపుల్స్ మోటివేషన్):**

మహావీర్ జయంతి సందర్భంగా ఆదివారం నగరంలో కబేళాలు మూతపడనున్నాయి. దీంతో ఆదివారం మాంసం దుకాణాలను మూసివేయనున్నారు. మహావీర్ జయంతి సందర్భంగా సిటీలోని కబేళాలతో పాటు అన్ని మాంసం దుకాణాలను ఆదివారం మూసివేయాలంటూ జీహెచ్ఎంసీ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో భాగ్యనగర పరిధిలోని మాంసం దుకాణాలు ఆదివారం మూతపడనున్నాయి. కాగా జైనులకు మహావీర్ జయంతి అత్యంత ముఖ్యమైన పండుగనే విషయం తెలిసిందే. హైదరాబాద్ నగరంలో జైనుల సంఖ్య గణనీయంగా ఉండడంతో జీహెచ్ఎంసీ ఈ నిర్ణయం తీసుకుంది. కాగా హైదరాబాద్ నగరంలో మాంసం విక్రయాలు గణనీయ సంఖ్యలో ఉంటాయి. సిటీలో పెద్ద సంఖ్యలో ఉన్న జనాభాతో పాటు వేలాది సంఖ్యలో ఉన్న హోటళ్లు, రెస్టారెంట్ల యాజమాన్యాలు కూడా ప్రతి రోజూ భారీ మొత్తం మాంసం ఉత్పత్తులను కొనుగోలు చేస్తుంటాయి. ఆదివారం ఈ పరిణామం మరింత ఎక్కువగా ఉంటుందనే విషయం తెలిసిందే.

## ఖమ్మం పార్లమెంట్ పరిధిలో సమన్వయకర్తలు

**హైదరాబాద్, ఏప్రిల్17(పీపుల్స్ మోటివేషన్):**

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఆయా పార్లమెంట్ నియోజకవర్గాల పరిధి లోని అసెంబ్లీ నియోజకవర్గాలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమన్వయకర్తలను నియమిస్తున్నారు. లిసిందే. తాజాగా ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాలకు సమన్వయకర్తలను కేటీఆర్ నియమించారు. ఇప్పటికే మెదక్, కరీంనగర్, జహీరాబాద్, పెద్దపల్లి, నిజామాబాద్, భువనగిరి, నల్లగొండ, నాగర్‌కర్నూల్, వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గాలకు సమన్వయకర్తలను ప్రకటించిన సంగతి తెలిసిందే.

## ఎపిలో ఎన్నికలకు నేడు నోటిఫికేషన్

- ఏర్పాట్లు చేసిన రాష్ట్ర ఎన్నికల అధికారులు
- నేడు నామినేషన్ దాఖలు చేయనున్న లోకేశ్

**అమరావతి, ఏప్రిల్17(పీపుల్స్ మోటివేషన్):**

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్‌లో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ గురువారం విడుదల కానుంది. దీంతో గురువారం నుంచి నామినేషన్ల ప్రక్రియకు రంగం సిద్ధమైంది. ఏప్రిల్ 25 తుదిగడువు. 26న నామినేషన్ల పరిశీలన, 29వరకు ఉపసంహరణకు తుది గడువుగా పేర్కొన్నారు. 21వ తేదీ ఆదివారం మినహా మిగతా రోజుల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. ఎంపీ అభ్యర్థుల నుంచి కలెక్టర్ ఛాంబర్‌లో, ఎమ్మెల్యే అభ్యర్థుల నుంచి ఆయా రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో నామినేషన్ పత్రాలు స్వీకరించను న్నారు. నామినేషన్ వేసే వ్యక్తితో పాటు మరో నలుగురిని మాత్రమే ఆర్వో ఛాంబర్‌లోకి అనుమతిస్తామని ఎన్నికల అధికారులు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ స్థానాలకు మే 13న పోలింగ్ జరగనుంది. అభ్యర్థులు ఒక్కొక్కరు నాలుగు సెట్ల వరకు నామినేషన్లు దాఖలు చేసేందుకు ఈసీ అవకాశం కల్పించింది. లోక్‌సభ, శాసనసభ నియోజకవర్గాల్లో నామినేషన్ల దాఖలుకు సంబంధించి 200 మంది రిటర్నింగ్ అధికారులను వేర్వేరుగా నియమించారు. నామినేషన్లకు ఏడు రోజులు మాత్రమే గడువు ఉండటంతో ఆ లోగా దాఖలు చేసేందుకు రాజకీయ పార్టీలు సిద్ధమవుతున్నాయి. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ గురువారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థిగా శుక్రవారం నామినేషన్ వేయనున్నట్టు ప్రకటించారు.

## తొలిదశ సార్వత్రిక సమరానికి సిద్ధం

**న్యూఢిల్లీ, ఏప్రిల్17(పీపుల్స్ మోటివేషన్):**

తొలిదశ సార్వత్రిక ఎన్నికల సమరానికి సర్వం సిద్ధమైంది. దేశవ్యాప్తంగా 543 లోక్‌సభ స్థానాలకు ఏడు విడతల్లో పోలింగ్ జరగనుండగా.. తొలి దశ పోలింగ్‌కు సంబంధించి ప్రచారానికి బుధవారం సాయంత్రం తెర పడింది. రాజకీయ పార్టీల ప్రచారంతో మార్మోగిన మైకులు.. బుధవారం సాయంత్రం ఐదు గంటలకు మూగబోయాయి. మొత్తం 21 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో కలిపి 102 లోక్‌సభ స్థానాలకు ఏప్రిల్ 19న మొదటి విడత పోలింగ్ జరగనుంది. తమిళనాడులో మొత్తం 39 స్థానాలు ఉండగా అక్కడ ఒకేరోజు పోలింగ్ జరగనుంది. రాజస్థాన్ 12, ఉత్తర్‌ప్రదేశ్ 8, మధ్యప్రదేశ్ 6, మహారాష్ట్ర, అస్సాం, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో అయిదు చొప్పున, బిహార్‌లో నాలుగు, పశ్చిమ బెంగాల్‌లో మూడు, అరుణాచల్ ప్రదేశ్, మణిపుర్, మేఘాలయాల్లో రెండు చొప్పున, ఛత్తీస్‌గఢ్, మిజోరం, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర, అండమాన్ నికోబార్, జమ్మూ కశ్మీర్, లక్షద్వీప్, పుదుచ్చేరిలలో ఒక్కో లోక్‌సభ స్థానానికి ఏప్రిల్ 19న పోలింగ్ జరగనుంది. తొలిదశ పోలింగ్‌లో భాగంగా మొత్తం ఎనిమిది మంది మంత్రులు, ఇద్దరు మాజీ ముఖ్యమంత్రులు, ఓ మాజీ గవర్నర్ పోటీలో ఉన్నారు. నాగ్‌పుర్ స్థానం నుంచి బరిలో ఉన్న కేంద్ర రోడ్డు, రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ.. హ్యాట్రిక్ కొట్టాలని చూస్తున్నారు. ఏడుసార్లు ఎంపీగా పనిచేసిన విలాస్ ముత్తెంవార్‌ను 2014 ఎన్నికల్లో ఓడించిన ఆయన.. 2019లో ప్రస్తుత మహారాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ నానా పటోల్‌పై 2.16 లక్షల మెజార్టీతో గెలుపొందారు. అరుణాచల్ వెస్ట్ నుంచి కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు పోటీలో ఉన్నారు. 2004 నుంచి వరుసగా మూడుసార్లు గెలుపొందారు. ఆయన ప్రత్యర్థిగా మాజీ సీఎం, కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు నబం తుకీ బరిలో ఉన్నారు. అస్సాంలోని డిబ్రూగఢ్ స్థానం నుంచి కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ పోటీ చేస్తున్నారు. న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘవాల్, ఎల్.మురుగన్ వంటి ప్రముఖులు బరిలో ఉన్నారు.

# ఎన్నికలు స్వేచ్ఛగా జరిగితే బిజెపి ఔట్









- 180 సీట్లకు మించి సాధిచడం కష్టమే
- ఇవిఎంల ట్యాంపరింగ్ లేకుండా చేయగలరా
- 400 సీట్లు వస్తాయని ధీమాగా ఎలా చెప్పగలరు
- యూపి ఎన్నికల ప్రచారంలో ప్రియాంక

**లక్నో, ఏప్రిల్17(పీపుల్స్ మోటివేషన్):**

ఎన్నికలు సజావుగా జరిగితే..ఈవిఎంల ట్యాంపరింగ్ జరక్కపోతే బిజెపికి 180కి మించి సీట్లు రావని కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ అన్నారు. లోక్‌సభ ఎన్నికల వేళ ఈవీఎంల ట్యాంపరింగ్ అంశాన్ని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా ప్రస్తావించారు. ఈవీఎంల ట్యాంపరింగ్ లేకుండా దేశంగా స్వేచ్ఛగా, సజావుగా ఎన్నికలు జరిగితే బీజేపీకి 180కి మించి సీట్లు రావని అన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని షహరాన్‌పూర్‌లో బుధవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రియాంక మాట్లాడుతూ, ఏ ఆధారంతో 400కు పైగా సీట్లు గెలుస్తామని బీజేపీ చెబుతోందని ప్రశ్నించారు. వాళ్లేమైనా జ్యోతిష్యులా? ఏ ఆధారంతో 400కు పైగా సీట్లు గెలుస్తామని అంటున్నారు? వాళ్లు ఇంతకుముందు ఏదైనా చేసి ఉండాలి. లేదంటే 400 సీట్లు వస్తాయని ఎలా ఢంకా బజాయిస్తున్నారని ప్రశ్నించారు. ఈరోజు దేశంలో ఈవీఎంల ట్యాంపరింగ్ లేకుండా ఎన్నికలు జరిగితే బిజెపికి 180కు మించి సీట్లు రావని నేను ధీమాగా చెప్పగలను. నిజానికి 180 కంటే తక్కువ సీట్లే వాళ్లకు వస్తాయని ప్రియాంక గాంధీ అన్నారు. ప్రజలు మార్పుకోరుకుంటున్నారని, ఈతరహా రాజకీయాలను ఆశించడం లేదని ప్రియాంక గాంధీ అన్నారు. పదేళ్లుగా సామాన్య ప్రజానీకం, మహిళల జీవితాల్లో ఎలాంటి అభివృద్ధి లేదని, ఉద్యోగాలు లేవని, ధరలు కిందకు దిగడం లేదని అన్నారు. ఇది పండుగల సీజన్ అయినప్పటికీ, ఈరోజు రామనవమి చేసుకుంటున్నప్పటికీ ప్రజలకు దగ్గర ఏది కొనాలన్నా డబ్బులు లేవన్నారు. ప్రధాని నిరుద్యోగం గురించి మాట్లాడరు. ద్రవ్యోల్బణం ఊసెత్తరు. ఆయన చుట్టూ ఉన్నవాళ్లు కూడా ఆయనకు ఈ విషయం చెప్పరు. ప్రజల నుంచి ఆయన దూరంగా జరిగారని ప్రియాంక వ్యాఖ్యానించారు. షహరాన్‌పూర్ ప్రజల నుంచి తమకు వస్తున్న అనూహ్య స్పందన దిగ్భ్రాంతిని కలిగిస్తోందని, ప్రజలకు అన్యాయం చేసిన బీజేపీకి ఉద్వాసన తప్పదని అన్నారు. షహరాన్‌పూర్ లోక్‌సభ నియోజకవర్గానికి ఈనెల 19న ఎన్నిక జరుగనుండగా, కాంగ్రెస్ అభ్యర్థిగా ఇమ్రాన్ మసూద్ ఇక్కడ పోటీ చేస్తున్నారు. బీజేపీ సిట్టింగ్ ఎంపీ రాఘవ్ లఖన్‌పూర్ తిరిగి ఆ పార్టీ టిక్కెట్‌పై బరిలో ఉన్నారు. ఇకపోతే కంగనా రనౌత్ వ్యాఖ్యలపై మాట్లాడేందుకు ప్రియాంక గాంధీ నిరాకరించారు. ఎవరో ఏదో మాట్లాడితే దానికి తాను స్పందించాల్సిన అవసరం లేదన్నారు. తమ గురించి కంగన మాట్లాడినందుకు ధన్యవాదాలు అని ప్రకటించారు. కంగన రనౌత్ వ్యాఖ్యలపై సమాధానం చెప్పాలని మీడియా ప్రతినిధులు అడగగా ప్రియాంక గాంధీ అసహనం వ్యక్తం చేశారు. అర్థం పర్థం లేని కామెంట్ల గురించి నేను మాట్లాడాలా అని ఒకింత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ఆరోపణలను కొన్నేళ్ల నుంచి ఎదుర్కొంటున్నామని ప్రియాంక వివరించారు. తన తండ్రి రాజీవ్ గాంధీ బతికి ఉన్న సమయంలో తన తల్లి సోనియా గాంధీ ఇలాంటి సమస్యలను ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. కంగన రనౌత్ హిమాచల్ ప్రదేశ్ మండి లోక్ సభ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. ఇటీవల జరిగిన ఓ ఇంటర్వ్యూలో గాంధీ కుటుంబం గురించి కంగన రనౌత్ స్పందించారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ రాజకీయాలకు సరిపోరని స్పష్టం చేశారు. తన స్వార్థ్యం కోసం ఓ గొప్ప తల్లిని రాహుల్ గాంధీ ఇబ్బందికి గురిచేశాడు. సోనియా గాంధీకి ఇష్టం లేకున్నా సరే రాజకీయాల్లో కొనసాగుతున్నారు. రాజకీయాల్లో కంటిన్యూ అయ్యేందుకు సోనియా గాంధీని వేధిస్తున్నారు అని' కంగన రనౌత్ సంచలన ఆరోపణలు చేశారు.

# దొంగే దొంగ అన్నట్లుగా బాబు పరిస్థితి

- జగన్‌పై రాయిదాడి ఖచ్చింతంగా బాబు పనే
- వైఎస్సార్సీపీ అధికార ప్రతినిధి రవిచంద్రారెడ్డి

**అమరావతి, ఏప్రిల్17(పీపుల్స్ మోటివేషన్):**

చంద్రబాబు నాయుడు ప్రవర్తన చూస్తుంటే ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డిపై దాడిచేయించిన అసలు దొంగ ఆయనే అనిపిస్తుందని వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కనుమూరి రవిచంద్రారెడ్డి అన్నారు. ముందు జాగ్రత్త కోసం దొంగే..దొంగా..దొంగా అని అరుస్తున్నాడేమోనని అన్నారు. నీ వరకూ వస్తుందని భుజాలు తడుముకుంటున్నావా బాబు అంటూ ప్రశ్నించారు. ఇప్పటికే టీడీపీ అంటే టోటల్‌గా దివాళా తీసే పార్టీ అయిందని, జూన్ 4 నాటికి టీడీపీ అంటే తూర్పు తిరిగి దండం పెట్టే పార్టీగా మిగలనుందని విమర్శించారు. టీడీపీ విజయవాడ సెంట్రల్ అభ్యర్థి బొండా ఉమని సీఎం జగన్‌పై జరిగిన దాడి కేసులో ఇరికించేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు చంద్రబాబు ఆందోళన చేందుతున్నారు. పోలీసు అధికారులు వైఎస్సార్సీపీ ప్రమేయంతో పనిచేస్తున్నారని దుర్మార్గమైన స్టేట్ మెంట్ ఒకటి ఇచ్చాడు. చంద్రబాబూ...ఇంత వరకూ పోలీసులు ఎటువంటి స్టేట్‌మెంట్ ఇవ్వలేదు. వారి దర్యాప్తు గురించి కానీ, ఎవరిని విచారిస్తున్నారన్న విషయం కానీ, ఎవరి పేర్లు అందులో ఉన్నాయన్నది ఏదీ పోలీసులు ఇంకా చెప్పలేదు. అలాంటప్పుడు మీకు ఏం సమాచారం ఉండి ఇలాంటి ప్రెస్ రిలీజ్ ఇచ్చారో సమాధానం చెప్పాలని అన్నారు. అధికారికంగా చంద్రబాబు ఇలాంటి ప్రెస్‌నోట్ ఇస్తున్నారంటే మీరు భుజాలు తడుముకుంటున్నట్లు అర్థం కావడంలేదా అని అన్నారు. కచ్చితంగా మీరు దొరికిపోయారని, మీరే ఈ దాడి చేయించారని చెప్పకనే చెప్తున్నారని అన్నారు. మీరు గుంటూరు దాటిన తర్వాత జగన్ బస్సు యాత్రకు క్రేజ్ తగ్గుతుందని భావించారు. కానీ గుంటూరు నుంచి విజయవాడ వచ్చే సరికి కృష్ణా వారధి పోటెత్తడంతో పాటు విజయవాడ జనసంద్రంగా మారింది. ఆ జన ప్రవాహాన్ని చూసి ఓర్చుకోలేక మీరే ముఖ్యమంత్రి జగన్‌పై దాడి చేశారని ఖచ్చితంగా అర్థం అవడం లేదా అని ప్రశ్నించారు. మీరే చెప్తున్నట్లు, ఈ దాడి వెనక బోండా ఉమ ఉన్నట్టు మీరు చెప్తున్నారంటే... చివరకు ఈ కేసు మీ వరకూ వస్తుందని భయపడుతున్నారా చంద్రబాబు అని నిలదీశారు. వాళ్ల స్పందన చూస్తే అసలు దొంగ చంద్రబాబేనా అనే అనుమానాలు కలుగుతున్నాయన్నారు. తన పేరు ఎక్కడ బయటకు వస్తుందోనని బాబు భయపడుతున్నాడా అనే సందేహం కలుగుతోంది. అసలు చంద్రబాబుకు ఈ సమాచారం ఎక్కడి నుంచి వచ్చింది? ఖచ్చితంగా ఈ దాడి చేయించింది చంద్రబాబే అనేది వారి స్పందన చూస్తే తెలుస్తోందని అన్నారు.

# యూపిలో బిజెపి తుడిచిపెట్టుకు పోతుంది

**ప్రచారంలో అఖిలేశ్ యాదవ్ వెల్లడి**

**లక్నో, ఏప్రిల్17(పీపుల్స్ మోటివేషన్):**

వచ్చే ఎన్నికల్లో ఘజియాబాద్ నుంచి ఘాజీపూర్ వరకు భాజపా తుడిచిపెట్టుకుపోతుందని సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ బుధవారం పేర్కొన్నారు. అఖిలేష్ తన ప్రచారంలో ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ... ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి భాజపాను ఘజియాబాద్ నుంచి ఘాజీపూర్ వరకు తుడిచిపెడుతుంది. రైతులు భాజపా తీరుతో విసిగిపోయి ఉన్నారు. ఎన్నికల్లో ఇండియా కూటమి ప్రజలకు కొత్త ఆశను కలిగిస్తోంది. తమ మేనిఫెస్టోలో పేదరిక నిర్మూలనకు సంబంధించిన ఎన్నో అంశాలు ఉన్నాయని రాహుల్‌గాంధీ చెప్పినట్లుగా భారత కూటమిలోని భాగస్వామ్య పార్టీలు రైతులకు కనీస మద్దతు ధరలను ఇస్తామని హామీ ఇస్తున్నాయి. భారత ప్రభుత్వం రైతుల ఆదాయాన్ని పెంచిన రోజే దేశంలో పేదరికం అంతమవుతుందని అన్నారు. భాజపా అవినీతిపరుల అడ్డాగా మారిందని ఆయన విమర్శించారు. ఎలక్టోరల్ బాండ్లు వారి అవినీతిని బట్టబయలు చేశాయన్నారు. పశ్చిమం నుంచి వీచే గాలి భారత మొదటి దశ ఎన్నికలను ప్రభావితం చేస్తుందని ఆయన తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో ఏప్రిల్ 26న, ఘాజీపూర్‌లో జూన్ 1న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో అఖిలేష్ ఈ వ్యాఖ్యలు చేశారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
గురువారం । ఏప్రిల్ । 18 । 2024
జనరల్ న్యూస్ 07

# రాజకీయ లబ్ది కోసమే ఎన్నికల బాండ్లు

- బిజెపి తీరుపై మండిపడ్డ మంత్రి పొన్నం

**హన్మకొండ, ఏప్రిల్17(పీపుల్స్ మోటివేషన్):**

రాజకీయ లబ్ది కోసం క్రిబ్ కో క్రింద నల్లధనాన్ని వేల కోట్ల రూపాయల విరాళాలు సేకరించి రాజకీయం చేస్తున్నారని బీజేపీపై రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. రాజకీయ పార్టీలు బాండ్ల రూపంలో విరాళాలు సేకరించవచ్చని మోదీ స్వయంగా చెప్పారన్నారు. నల్ల ధనాన్ని మోదీ.. ఏ విధంగా ప్రోత్సహిస్తున్నాడో అర్థం చేసుకోవచ్చునని ఆయన అన్నారు. బుధవారం హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని ఎల్కతుర్తి మండలం పెంచికల్ పేట గ్రామంలో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... శ్రీ రామనవమి శుభాకాంక్షలు తెలిపారు. రాముడి లాంటి పాలన దక్షత ప్రభుత్వానికి ఇవ్వాలని కోరుకున్నట్లు చెప్పారు. అనంతరం బీజేపీ పార్టీ వేల కోట్ల రూపాయల బాండ్లు తీసుకున్నారని విమర్శించారు. శరత్ చంద్ర రెడ్డి అనే వ్యక్తి రూ.500 కోట్ల విరాళాలు ఇవ్వడంతో లిక్కర్ కేసులో ఆయనకు బెయిల్ వచ్చిందని మంత్రి పొన్నం అన్నారు. మరొక వ్యక్తి రూ.100 కోట్లు ఇచ్చిండని.. అంటే ఆయనకు కాంట్రాక్టు వచ్చిందని చెప్పారు. ఈ విధంగా బీజేపీ వేల కోట్ల రూపాయలు రాజకీయ లబ్ది కోసం విరాళాలు సేకరించిందన్నారు. దీనిపై సుప్రీం కోర్టు మొట్టికాయలు వేసి బాగోతం బయటపెట్టిందన్నారు. నల్లడబ్బు వున్నోడిపై చర్య తీసుకోవాల్సింది పోయి.. బాండ్ల రూపంలో విరాళాలు సేకరిస్తారా?.. నల్లడబ్బు మీ దగ్గరికి వస్తే తెల్లగా అవుతుందా అని ప్రశ్నించారు. ఉత్తర భారతంలో బీజేపీ గ్రాఫ్ పడిపోయిందని.. లోక్ సభ ఎన్నికల్లో ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని చెప్పారు. రాష్ట్రంలో రాముడి దయతోనే సుపరిపాలన అందిస్తామని మంత్రి పొన్నం తెలిపారు.



# టిడిపి హయాంలో దళితుల శిరోముండనం కేసు

- దోషి తోటకు కొమ్ముకాసిన నాటి ప్రభుత్వం
- నేడు వైసిపి నుంచి ఎమ్మెల్యేగా బరిలో త్రిమూర్తులు

**రాజమహేంద్రవరం, ఏప్రిల్17(పీపుల్స్ మోటివేషన్):**

దళితులకు శిరోముండనం కేసు నుంచి తప్పించుకునేందుకు తోట త్రిమూర్తులు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో చేరి పదవులను అనుభవిస్తూ కేసును నీరుగార్చేందుకు ప్రయత్నాలు చేశారు. టిడిపి ప్రభుత్వ హయాంలో ఈ ఘటన జరిగింది. నాడు ఆయన ఎంఎల్ఏగా ఉన్నారు. బాధితులకు న్యాయం చేయాల్సిన నాటి టిడిపి సర్కారు అందుకు విరుద్ధంగా తోటకు కొమ్ముకాసింది. కేసును ఎత్తివేస్తూ ఏకంగా జిఒ జారీ చేసింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా దళితులు ఉద్యమించారు. అప్పటి న్యాయవాది బొజ్జా తారకం బాధితుల పక్షాన హైకోర్టులో రిట్ వేశారు. ప్రభుత్వ జిఒను రద్దు చేయించారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది. పదేళ్ల పాటు సాగిన కాంగ్రెస్ పాలనలో బాధితుల తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పిపి)ని నియమించింది. కేసు వేగం పుంజుకుంది. మళ్లీ టిడిపి ప్రభుత్వం రావడంతో కాంగ్రెస్ ప్రభుత్వం నియమించిన పిపిని తొలగించింది. బాధితులు, దళిత సంఘాలు కోర్టును ఆశ్రయించాయి. కేసు కోర్టులో ఉండగా అప్పటి టిడిపి ప్రభుత్వంలో ఎంఎల్ఏగా ఉన్న తోట త్రిమూర్తులు సర్కారు సాయంతో మరో పిపిని నియమించేలా పలుకుబడిని ఉపయోగించారు. తదనంతరం వైసిపి సర్కారు వచ్చింది. వచ్చిన నెలలోనే శిరోముండనం బాధితులకు కులధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని ఆదేశాలిచ్చి త్రిమూర్తులును తనవైపు తిప్పుకుంది. పార్టీలో చేర్చుకోవడమే కాకుండా ఎంఎల్సి పదవి కూడా ఇచ్చింది. ప్రస్తుతం త్రిమూర్తులుకు మండపేట ఎమ్మెల్యే టికెట్‌ను వైసిపి ఇచ్చి సార్వత్రిక ఎన్నికల బరిలో నిలిపింది. ఈ తీర్పు నేపథ్యంలో వైసిపి సర్కారు ఎలా స్పందిస్తుందో చూడాలి. ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 28 ఏళ్ల నాటి శిరోముండనం కేసులో విశాఖఎస్సీ, ఎస్టీ కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. శిరోముండనం కేసులో తోట త్రిమూర్తులకు 18 నెలల జైలుశిక్ష, లక్షన్నర జరిమానా విధించింది. దళితులకు శిరోముండనం కేసులో 28 ఏళ్లకుపైగా విచారణ సాగిన తర్వాత విశాఖ కోర్టు నేరం చేసినట్లుగా నిర్ధారించి తీర్పు ఇచ్చింది. ఈ కేసులో తోట త్రిమూర్తులుతో పాటు 9 మంది నిందితులుగా ఉన్నారు. 1994లో రామచంద్రాపురం నుంచి ఇండిపెండెంట్‌గా ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత తోట త్రిమూర్తులు స్థానిక దళితులపై దాడులకు పాల్పడ్డారు. రాజకీయంగా తమకు ఎదురొస్తున్నారనే అక్కసుతో ఐదుగురు దళితుల్ని హింసించి కనుబొమ్మలు తొలగించి, శిరోముండనానికి పాల్పడ్డారు. ఘటన జరిగిన సమయంలో టీడీపీ అధికారంలో ఉంది. ప్రస్తుతం మండపేట వైసీపీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో తోట త్రిమూర్తులు ఉన్నారు. ఘటన జరిగిన 28ఏళ్ల తర్వాత వెంకటాయపాలెం శిరోముండనం కేసులో విశాఖ కోర్టు తీర్పును వెలువరించింది. శిరోముండనం కేసులో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు నిందితుడిగా ఉన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పాత్రను ప్రాసిక్యూషన్ నిరూపించింది. నిందితుల్లో ఒకరు మరణించగా 9మందికి శిక్షలు ఖరారు చేశారు. 1997 జనవరి 1న కేసు నమోదైంది. 1994లో తోట త్రిమూర్తులు రామచంద్రాపురం నుంచి ఇండిపెండెంట్‌గా గెలిచి టీడీపీలో చేరారు. స్థానికంగా తనకు వ్యతిరేకంగా ఉన్నారనే కారణంతో దాడి చేసి హింసించారని బాధితులు ఆరోపించారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. బాధితులకు న్యాయం చేయాలంటూ దళిత సంఘాలు పెద్దఎత్తున ఉద్యమించాయి. ఈఘటనలో మొత్తం 24 మంది సాక్షులుగా గుర్తించారు..వారిలో 11 మంది మృతి చెందారు..ఈ కేసు విచారణలో రకరకాల మలుపులు తిరిగింది. 1998లో ఈ కేసును కొట్టి వేస్తూ ప్రభుత్వం జీఓ జారీ చేసింది.. అయితే మళ్లీ హైకోర్టు ఆదేశాలతో 2000లో కేసు రీ ఓపెన్ చేశారు..2012 నుంచి 2019 వరకు 146 సార్లు ఈ కేసు వాయిదా పడింది..28 ఏళ్లుగా సాగిన విచారణ తర్వాత ఈ కేసులో తోట త్రిమూర్తులకు 18 నెలల జైలుశిక్ష, లక్షన్నర జరిమానా విధించింది.. ప్రస్తుతం ఏపీలో ఎన్నికలు జరుగుతున్న సమయంలో శిరోముండనం కేసు తీర్పు హాట్ టాపిక్‌గా మారింది.. అయితే 28 ఏళ్ల తర్వాత తీర్పు రావడంతో తమకు న్యాయం జరిగిందంటూ బాధితుల కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# దూకుడు పెంచిన జనసేనాని

- పార్టీ అభ్యర్థులకు భీ పారాలు అందచేత
- అవినీతి సర్కార్‌ను కూలదోసేందుకు కష్టపడదాం
- అభ్యర్థులు గెలుపు లక్ష్యంగా పనిచేయాలి
- పవన్ కళ్యాణ్ పిలుపు




**అమరావతి, ఏప్రిల్17(పీపుల్స్ మోటివేషన్):**

ఏపీలో ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ ఏపీలో రాజకీయవేడి పెరుగుతోంది. ఇప్పటికే అన్ని పార్టీల అభ్యర్థులు ప్రచారంలో మునిగి తేలుతున్నారు. నిత్యం జనాల్లోనే వారిని ప్రసన్నం చేసుకునేందుకు యత్నిస్తున్నారు. తాజాగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ తమ పార్టీ అభ్యర్థులకు బి ఫారాలు అందజేశారు. తొలి ఫారంను జనసేన కీలక నేత నాదెండ్ల మనోహర్, లోకం మాధవికి పవన్ అందజేశారు. తనతో సహా 20 మంది ఎమ్మెల్యే, ఇద్దరు ఎంపీ అభ్యర్థులకు బి ఫారాలను పవన్ ఇచ్చారు. పాలకొండ నుంచి జయకృష్ణ వ్యక్తిగత కారణాలతో రాలేకపోయారు. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే జనసేన అభ్యర్థులకు ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ బీఫామ్‌లు అందజేశారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 21 అసెంబ్లీ, ఇద్దరు లోక్‌సభ అభ్యర్థులతో ప్రతిజ్ఞ చేయించారు. తొలుత నాదెండ్ల మనోహర్‌కు బీఫామ్ అందజేశారు. తెదేపా, భాజపాతో పొత్తులో భాగంగా జనసేనకు 21 అసెంబ్లీ, రెండో పార్లమెంట్ సీట్లు కేటాయించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ... ఐదేళ్ల వైకాపా పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందన్నారు. అందరం కలిసి రాష్ట్రాన్ని పునర్నిర్మించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలే దేవుళ్లు.. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటాం. పోలవరం పూర్తి చేసి, నదుల అనుసంధానానికి కృషి చేస్తాం. విద్య, ఉపాధి అవకాశాలు, అభివృద్ధికి కంకణబద్ధులై పనిచేస్తాం. వలసలు లేని, పస్తులు లేని వికసిత ఏపీ ఏర్పాటు మనందరి బాధ్యత. జనసేన, తెదేపా, భాజపా కూటమి గెలుపునకు చిత్తశుద్ధితో కృషి చేస్తాం. అవినీతి, రాక్షస పాలనను తరిమికొట్టాలి. అందరూ కలిసి పనిచేయాలి.. ప్రజల్లోకి వెళ్లాలి. వివాదాలకు తావులేకుండా రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పార్టీ అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం నాదెండ్ల మనోహర్ మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఎన్నికలు చాలా కీలకమని.. ప్రతిఒక్కరూ క్షేత్ర స్థాయిలో పర్యటనలు, ప్రచారం చేయాలన్నారు. ఈ ఐదేళ్లల్లో జరిగిన దాడులు, దారుణాలు ప్రజలకు వివరించాలన్నారు. పవన్ కల్యాణ్ మనపై నమ్మకంతో అవకాశం కల్పించారని నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ప్రజలకు మనమేం చేస్తామో, ఏమి చేయగలమో వివరించాలన్నారు. బీజేపీ, టీడీపీ నేతలను కలుపుకుని విజయమే లక్ష్యంగా అడుగులు వేయాలన్నారు. తప్పకుండా నవ శకానికి నాంది పలికేలా అందరూ కలిసి పని చేయాలని నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు.



# కాంగ్రెస్‌ను టచ్ చేస్తే బిఆర్ఎస్ పునాదులు ఖతం

- సిఎంను పట్టుకుని లిల్లీ పుట్ అంటారా
- ఏడాదిలోనే కూలుతుందని వ్యాఖ్యానిస్తారా
- కెసిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి కోమటిరెడ్డి

**నల్గొండ, ఏప్రిల్17(పీపుల్స్ మోటివేషన్):**

లోక్‌సభ ఎన్నికల్లో భారాసకు ఒక్క సీటు కూడా రాదని.. వస్తే తాను దేనికైనా సిద్ధమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. తమ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను కొనుగోలు చేయాలని ఆ పార్టీ నేతలు చూస్తున్నారని ఆరోపించారు. తమను టచ్ చేస్తే బిఆర్ఎస్‌ను భూస్తాపితం చేస్తామని హెచ్చరించారు. నల్గొండలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం పతనం అవుతుందంటూ భారాస అధినేత కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై కోమటిరెడ్డి ఘాటుగా స్పందించారు. తమను టచ్ చేస్తే భారాసను పునాదులతో సహా పెకిలిస్తామని హెచ్చరించారు. మూడు నెలల్లో ఆ పార్టీ దుకాణం బంద్ అవుతుందని.. ముగ్గురు ఎమ్మెల్యేలు మాత్రమే వారికి మిగులుతారన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, భాజపా మధ్యే పోటీ ఉంటుందని చెప్పారు. 12-13 సీట్లు తమ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ కవిత అరెస్ట్‌తో కేసీఆర్, కేటీఆర్ ఏదేదో మాట్లాడుతున్నారు. వాళ్లిద్దరూ త్వరలో జైలుకు వెళ్లడం ఖాయం. చర్లపల్లి జైలులో డబుల్ బెడ్‌రూమ్ కట్టించి స్వాగతం పలుకుతాం అని మంత్రి వ్యాఖ్యానించారు. కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీని టచ్ చేస్తే హైదరాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ పునాదులు లేకుండా చేస్తామని హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీ 30 మంది ఎమ్మెల్యేలు వస్తామంటున్నా తాము వద్దంటున్నామన్నారు. కాంగ్రెస్ అనుకుంటే తొమ్మిది మంది ఎమ్మెల్యేలు కూడా బీఆర్ఎస్ పార్టీలో ఉండరని సంచలన కామెంట్స్ చేశారు. ముఖ్యమంత్రిని లిల్లీ పుట్ అంటారా.... ప్రజల నుంచి వచ్చిన నాయకుడు రేవంత్ రెడ్డి... దొంగ పాస్ పోర్ట్‌లు చేయలేదు అంటూ వ్యాఖ్యలు చేశారు. విటమిన్ డీ తీసుకొని కేసీఆర్ దొంగ దీక్షలు చేసి చావు నోట్లో తలపెట్టి ఉద్యమం చేశానని చెప్పుకుంటారా అంటూ మండిపడ్డారు. కవిత జైలుకు పోయినా బుద్ధి మారలేదా అని ప్రశ్నించారు. అవినీతి చేసిన కేసీఆర్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మిర్యాలగూడలో రైస్ మిల్లుల దగ్గరికి తాను వెళ్ళాక రైతుల ధాన్యం రూ.2500 కొన్నారన్నారు. రేవంత్ రెడ్డి ముఖం చూసే ధైర్యం లేకనే రెండుసార్లు కేసీఆర్ అసెంబ్లీకి రాలేదన్నారు. 12-13 సీట్లలో కాంగ్రెస్ గెలుస్తుందని... బీఆర్ఎస్ పార్టీకి ఒక్క సీటూ రాదన్నారు. కవిత జైలుకు పోయాక కేసీఆర్‌కు మెంటలా ఉందని.. అందుకే రేవంత్ బీజేపీలోకి పోతున్నారని అంటున్నారని మండిపడ్డారు. రెండేళ్లయినా కవితకు బెయిల్ రాదన్నారు. కేసీఆర్ కట్టె పట్టుకొని వేటాడుతాం అంటున్నారని.... రేపటి నుంచి తాము వెంటాడుతామంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు.

# రాష్ట్రమంతటా సాధారణ వర్షపాతం

- మంచి వర్షాలు కురుస్తాయన్న వాతావరణశాఖ

**హైదరాబాద్, ఏప్రిల్17(పీపుల్స్ మోటివేషన్):**

రానున్న వానాకాలంలో రాష్ట్రమంతటా సాధారణ వర్షపాతం మించి అధిక వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అంచనా వేస్తోంది. ముఖ్యంగా తూర్పు తెలంగాణ జిల్లాలైన ఉమ్మడి ఖమ్మం, ములుగు, భూపాలపల్లి, వరంగల్, హనుమకొండతోపాటు నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లోని కొంత భాగంలో అధిక వర్షపాతం నమోదవుతుందని తెలిపింది. ఈ మేరకు జూన్- సెప్టెంబరు నెలల మధ్య వర్షాల ప్రభావంపై హైదరాబాద్ వాతావరణశాఖ నివేదిక విడుదల చేసింది. 'ఎల్ నినో పరిస్థితులు జూన్ నాటికి పూర్తిగా బలహీనపడతాయి. లానినా పరిస్థితులు జులైలో పుంజుకుంటాయి. నైరుతి రుతుపవనాలు జూన్ 8, 11వ తేదీల మధ్య రాష్ట్రంలోకి ప్రవేశిస్తాయని భావిస్తున్నాం. ఆ వెంటనే వానలు ప్రారంభమై జులైలో భారీ వర్షాలు నమోదవుతాయి. ఆగస్టులో సాధారణ రీతిలో కొనసాగుతూ.. తిరిగి సెప్టెంబరులో అధికంగా కురుస్తాయి' అని నివేదికలో పేర్కొంది. గతేడాది రుతుపవనాల రాక ఆలస్యం కావడం, లెక్కకు మించి వానల విరామ కాలాలు నమోదవడంతో సాగుకు విఘాతం కలిగింది. ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు నిండుకుని క్షామ పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ దఫా మాత్రం అలా ఉండదని వాతావరణశాఖ నిపుణులు సూచిస్తున్నారు.

# అమరావతి నమూనా గ్యాలరీ ధ్వంసం

**అమరావతి, ఏప్రిల్17(పీపుల్స్ మోటివేషన్):**

రాజధాని అమరావతి నమూనా గ్యాలరీని దుండగులు ధ్వంసం చేశారు. గతంలో ఉద్దండరాయునిపాలెంలో రాజధాని శంకుస్థాపన జరిగిన ప్రదేశంలో నమూనా గ్యాలరీని ఏర్పాటు చేశారు. ఇది ధ్వంసమైనట్లు స్థానిక రైతులు గుర్తించారు. అమరావతి ముఖచిత్రం, చారిత్రక ఘట్టాలు, మ్యాప్‌లు, కట్టడాలకు సంబంధించిన నమూనాలు, విశేషాలను తెలిపే బోర్డులను గుర్తుతెలియని వ్యక్తులు పగులగొట్టారు. వైకాపా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాజధాని శంకుస్థాపన జరిగిన ప్రదేశానికి సరైన రక్షణ ఏర్పాటు చేయలేదు. ఆ ప్రాంగణానికి ఉన్న గేట్లనూ అక్రమార్కులు తొలగించి పక్కన పడేశారు. ప్రస్తుతం అక్కడ సెక్యూరిటీ సిబ్బంది కూడా లేరు. రాజధాని ప్రాంతంలో ఇప్పటి వరకు రోడ్లను ధ్వంసం చేసి ఇసుక, కంకర, మట్టి, ఇనుము చోరీ చేసిన దుండగులు.. ఇప్పుడు శంకుస్థాపన ప్రాంతాన్నీ ధ్వంసం చేయడం దారుణమని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ఎన్నికల్లో పోటీకి దూరంగా ఆజాద్

**శ్రీనగర్, ఏప్రిల్17(పీపుల్స్ మోటివేషన్):**

డెమొక్రాటిక్ ప్రొగ్రసివ్ ఆజాద్ పార్టీ అధ్యక్షుడు గులాం నబీ ఆజాద్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయరాదని నిర్ణయించారు. జమ్మూకశ్మీర్‌లోని అనంతనాగ్-రాజౌరి లోక్‌సభ సీటుకు తన అభ్యర్థిత్వాన్ని ఆయన ఉపసంహరించుకున్నారు. దీంతో అనంతనాగ్-రాజౌరీ సీటు నుంచి డీపీఏపీ అభ్యర్థిగా మొహమ్మద్ సలీమ్ పరే పోటీలో ఉంటారు. ఈ విషయాన్ని డీపీఏపీ కశ్మీర్ ప్రొవిన్షియల్ ప్రెసిడెంట్ మహమ్మద్ అమీన్ భట్ ధ్రువీకరించారు. లోక్‌సభ ఎన్నికల్లో ఆజాద్ పోటీ చేయడం లేదని, ఆజాద్‌తో జరిగిన సమావేశంలో అడ్వకేట్ సలీమ్ పరేను అనంతనాగ్-రాజౌరి సీటులో డీపీఏపీ అభ్యర్థిగా నిలబెట్టాలని నిర్ణయించడం జరిగిందని అమీన్ భట్ తెలిపారు. కాగా, అనంతనాగ్-రాజౌరి పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి పీడీపీ అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ, నేషనల్ కాన్ఫరెన్స్ సీనియర్ నేత మియాన్ అల్తాఫ్ పోటీలో ఉన్నారు. జమ్మూకశ్మీర్‌లో ఐదు దశల్లో ఎన్నికలు జరుగనుండగా, జూన్ 4న ఫలితాలు వెలువడతాయి. ఒకే పార్లమెంటరీ నియోజకవర్గం ఉన్న లడఖ్‌లో మే 20న పోలింగ్ జరుగనుంది.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# రాజకీయాల్లోకి వచ్చే ఆలోచన లేదు : విజయ్ ఆంటోని


రాజకీయాల్లోకి వచ్చే ఆలోచన తనకు లేదని హీరో విజయ్ ఆంటోని అన్నారు. ఆయన నటించిన తాజా చిత్రం 'రోమియో' ఇటీవల విడుదలై హిట్ టాక్‌తో విజయవంతంగా ప్రదర్శితమవుతుంది. ఈ చిత్ర ప్రమోషన్ కార్యక్రమాల్లో భాగంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో డబ్బులు ఇస్తే ఓటర్లు తీసుకుని మీకు నచ్చిన మంచి అభ్యర్థికి ఓటు వేయాలని సూచించారు. ఈ వ్యాఖ్యలు చర్చనీయాంశంగా, వివాదాస్పదంగా మారాయి. ఈ నేపథ్యంలో ఇటీవల మదురైకు వెళ్లిన ఆయన్ను ఇదే అంశంపై మీడియా ప్రశ్నించగా, తన వ్యాఖ్యలకు వివరణ ఇచ్చారు. ఓటుకు డబ్బులు తీసుకోవడం మంచిదని నేను చెప్పలేదు. పేదరికంలో మగ్గుతున్నవారు డబ్బులు తీసుకోవాల్సిన పరిస్థితి ఉన్నప్పటికీ.. అలాంటివారు మంచి వారిని ఎంచుకుని ఓటు వేయాలని కోరా. నేను సాధారణంగా మాట్లాడే విషయాన్ని వివాదాస్పదం చేస్తున్నారు. అలాంటి ఆలోచనలు నాకు లేవు. ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల మధ్య యుద్ధాలు జరుగుతున్నాయి. కానీ, భారత్‌లో మాత్రం శాంతియుత వాతావరణం నెలకొంది. ఎవరు అధికారంలోకి వచ్చినా ఈ శాంతిని కాపాడుతారు. భవిష్యత్తులో రాజకీయాలకు వచ్చే విషయంపై ఇప్పటికైతే ఎలాంటి ఆలోచన లేదు' అని పేర్కొన్నారు. కాగా.. 'రోమియో' మూవీ తెలుగులో 'లవ్ గురు' పేరుతో విడుదలైంది. ఈ సినిమా నుంచి ఓ ఎ÷-జగైటింగ్ ఆఫర్‌ను మేకర్స్ అనౌన్స్ చేశారు. 'లవ్ గురు' సినిమా చూసే ప్రేక్షకులలో విజేతలను ఫ్యామిలీతో సమ్మర్ హాలీడే టూర్ తీసుకెళ్తామని ప్రకటించారు. ఫస్ట్ ప్రైజ్ విన్నర్‌కు మలేషియా, సెకండ్ ప్రైజ్ విజేతకు కాశ్మీర్, థర్డ్ ప్రైజ్ విన్నర్‌కు ఊటీకి హాలీడే ట్రిప్ తీసుకెళ్తామని 'లవ్ గురు' టీమ్ తెలిపింది. మృణాళిని రవి హీరోయిన్‌గా నటించిన ఈ సినిమాను విజయ్ ఆంటోనీ ఫిలిం కార్పొరేషన్ బ్యానర్ పై మీరా విజయ్ ఆంటోనీ సమర్పణలో విజయ్ ఆంటోనీ నిర్మించారు.




## జై హనుమాన్ ఫస్ట్ లుక్ విడుదల

టాలీవుడ్ లేటెస్ట్ సెన్సేషన్ ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో వచ్చిన రీసెంట్ బ్లాక్ బస్టర్ 'హనుమాన్'. తేజ సజ్జా కథానాయకుడిగా నటించిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి వరల్డ్‌వైడ్‌గా రూ.250 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ఇదిలావుంటే ఈ సినిమా ముగింపులో సీక్వెల్ ఉంటుందని ప్రశాంత్ వర్మ ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా దీనికి సంబంధించిన అప్‌డేట్‌ను ఇచ్చాడు ప్రశాంత్ వర్మ. శ్రీ రామ నవమి సందర్భంగా 'హనుమాన్' సీక్వెల్ 'జై హనుమాన్' ఫస్ట్ లుక్ పోస్టర్‌ను పంచుకున్నాడు. ఇక ఈ పోస్టర్‌లో రాముడి చేతిలో హనుమంతుడు చేయి వేసినట్లు పోస్టర్ కనిపిస్తుంది. ఈ పోస్టర్‌పై ఈ పవిత్రమైన రామనవమి సందర్భంగా ఆ శ్రీరాముని ఆశీస్సులతో ఇదే నా ప్రమాణం.. జై హనుమాన్ తో ప్రపంచ ప్రేక్షకులకి ఒక మునుపెన్నడూ లేని అనుభూతిని అందిస్తానని లైఫ్ టైం లో సెలెబ్రేట్ చేసుకునే సినిమాగా తీర్చిదిద్దుతానని అంటూ ప్రశాంత్ రాసుకోచ్చాడు. ఇక ఈ చిత్రం 'రాముడికి హనుమంతుడు ఇచ్చిన మాట ఏమిటి?' అన్న స్టోరీతో రానుంది. ఇక ఈ పోస్టర్ చూసిన ఆడియన్స్ థ్రిల్‌గా ఫీలవుతున్నారు. ఈ సినిమాను 2025 విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.




## డిసెంబర్ 20ని లాక్ చేసిన రాబిన్ హుడ్

టాలీవుడ్ హీరో నితిన్ వెంకీ కుడుముల కాంబోలో వస్తున్న తాజా చిత్రం రాబిన్‌హుడ్ భీష్మ సినిమా తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో ఈ సినిమా వస్తుండటంతో ప్రేక్షకులలో భారీ అంచనాలు ఉన్నాయి. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే. ఇప్పటికే మూవీ నుంచి ఫస్ట్ లుక్ విడుదల చేయగా మంచి ఆదరణ లభించింది. అయితే నేడు శ్రీరామ నవమి సందర్భంగా మూవీ నుంచి విడదల తేదీ అనౌన్స్ చేశారు మేకర్స్. ఈ సినిమాను వరల్డ్ వైడ్‌గా డిసెంబర్ 20న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించారు. ఈ విషయాన్ని తెలుపుతూ.. కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఇక ఈ సినిమాలో రాశీఖన్నాను నాయికగా ఖరారు చేసినట్లు సమాచారం. గతంలో ఈ జంట 'శ్రీనివాస కల్యాణం' చిత్రంలో నటించారు. సుదీర్ఘ విరామం తర్వాత మరోసారి ఈ జోడీ వెండితెరపై సందడి చేయడానికి సిద్ధమవుతున్నది. మరోవైపు ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు సంజయ్‌దత్ కీలకపాత్రలో నటిస్తున్నట్లు సమాచారం. నితిన్‌కు ఉన్న పాన్ ఇండియా మార్కెట్‌ను దృష్టిలో పెట్టుకుని సంజయ్‌దత్ ఈ సినిమాకు తీసుకున్నట్లు టాక్ నడుస్తుంది.

# కృతిసనన్ అందాల ఆరబోత



కృతిసనన్ ప్రస్తుతం బాలీవుడ్‌ను ఏలుతున్న కథానాయిక. ఇటీవల ఆదిపురుష్ సినిమాలో ప్రభాస్‌తో కలిసి సీతగా నటించింది. వన్ నేనొక్కడినే సినిమాలో మహేశ్‌బాబు సరసన కథనాయికగా చేసి వెలుగులోకి వచ్చిన ఈ భామ ఆ తర్వాత బాలీవుడ్‌లో చేతినిండా చిత్రాలతో దూసుకుపోతుంది. ఇప్పటివరకు పాతికపైనే సినిమాలు చేసిందంటే అమ్మడి స్పీడు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. పైగా ఈ చిత్రాలలో మ్యాగ్జిమం అన్ని బడా హీరోల సినిమాలు కావడం విశేషం. లేడీ ఓరియంటెడ్ అయినా గ్లామర్ సినిమాలైనా ఫస్ట్ ఛాయిస్ కృతిసనన్‌గా మారింది. తాజాగా క్రూ అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని దక్కించుకున్న ఈ సుందరి కాస్త విరామం దొరకడంతో మ్యాగ్జిన్‌లకు ఫొటోషూట్లు చేస్తూ బిజీగా ఉంటోంది. ఈక్రమంలో ఎల్లే అనే మ్యాగ్జిన్ కోసం చేసిన ఫొటోషూట్ బాగా వైరల్ అవుతోంది. కృతిసనన్ వంటిపై భాగంలో బ్లూ జీన్స్ షర్ట్ ధరించి బటన్స్ వదిలేసి దిగిన ఈ ఫొటోలు సోషల మీడియాలోపెద్ద దుమారమే రేపుతున్నాయి.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com